17 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 05 ఏప్రిల్ 2024 | పేజీలు 13

# అలిపిరిలో అన్నమయ్య మెట్లోత్సవం



ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ చెప్పారు. తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతిని పురస్కరించుకుని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం ఉదయం అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లోత్సవం వైభవంగా జరిగింది.

తిరుమల మేజర్ న్యూస్,

2లో..



# జగన్నినాదం

# జనమే జగన్...జగనే జనం...



మీరు వేసే ఓటు తలరాతలు మార్చాలని ఆలోచన చేయండి

జగన్ కోసం జనం జనం కోసం

జగన్ అంటూ కిక్కిరించిన నాయుడుపేట భారీ బహిరంగ సభ

మీ బిడ్డ మంచి చేశాడు అని నమ్మితే

నాకు మీరే సైనికులుగా పనిచేయండి.

మీ బిడ్డ నమ్ముకున్నది పైన దేవుడిని ప్రజలను

జనసంద్రంగా మారిన నాయుడుపేట మేమంతా సిద్ధం సభ.

వేసే ప్రతి ఓటు తలరాతను మార్చేలా ఉండాలని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని వైకాపా అధినేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు గురువారం నాయుడుపేట మండల పరిధిలోని తుమ్మూరు జాతీయ రహదారి వద్ద ప్రాంతంలోసూళ్లూరుపేట శాసనసభ్యులు కిలిపెట్టి సంజీవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మేమంతా సిద్ధం సభలో పాల్గొని ప్రసంగించారు 2024 ఎన్నికలు విలువలు, విశ్వసనీయత,ఇంటింటి అభివృద్ధి,మంచి చేస్తున్న జగన్ ఒకవైపు .ప్రజలకు మోసం చేయటమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు మధ్య యుద్ధం జరిగే యుద్ధంలో రెండు బటన్లు ఫ్యాన్ మీద నొక్కి చంద్రముఖి చంద్రబాబును పెట్టెలో బంధించాల్సిన అవసరం ఉందన్నారు.

నాయుడుపేట, మేజర్ న్యూస్

మిగతా 2 లో



# రానున్నది తెలుగు ప్రభంజనం

**ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్**



థామస్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన యువకులు

**వెదురుకుప్పం,మేజర్‌న్యూస్**

రాష్ట్రంలో రానున్నది తెలుగు దేశం పార్టీ అని, తెలుగుదేశం ప్రభంజనంలో వైసీపీ పార్టీ కొట్టుకుపోతుందని జీడీ నెల్లూరు ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. గురువారం దేవర గుడిపల్లి పంచాయతీలో మన ఇంటికి మన థామస్ కార్యక్రమం థామస్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రజలు వైసీపీ ప్రభుత్వం పై విరక్తి చెంది మార్పును కోరుకుంటున్నారని, దీంతో రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యం అని ఆయన అన్నారు.

మిగతా 2 లో

**జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ లబ్దికోసం**

# తెరపైకి వాలంటీర్ల వ్యవస్థ

**బిజెపి నేత కోలా ఆనంద్**

వివరాలు 3 లో



మాట్లాడుతున్న కోలా ఆనంద్

# మైనార్టీలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ



మాట్లాడుతున్న గాజుల ఖాదర్ భాషా

**గాజుల ఖాదర్ భాషా**

**కుప్పం, మేజర్‌న్యూస్:** మతతత్వ రాజకీయాలకు పెట్టింది పేరు జగన్ రెడ్డి అని..మైనార్టీలకు అండగా నిలిచిన ఏకై క పార్టీ తెలుగుదేశం పార్టీ అని గాజుల ఖాదర్బాషా పే ర్కొన్నారు

మిగతా 4 లో

# సుధీర్ రెడ్డిపై హత్యాయత్నం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**

టిడిపి ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం ఐదో వార్డులో ప్రచార నిర్వహిస్తున్న సందర్భంగా ఓ వ్యక్తి ఈ ఫోటో తీసుకోవాలంటూ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అనుచరులను కోరగా వారు సుధీర్ రెడ్డి వద్దకు తీసుకువచ్చిన సమయంలో షేక్ హ్యాండ్ ఇవ్వాలని కోరడంతో దగ్గర తీసుకెళ్లడంతో పెట్టుకున్న కత్తితో సుధీర్ రెడ్డి పై హత్యాయత్నం దాడి జరుగుతున్న సమయంలో పక్కనే ఉన్న టిడిపి శ్రేణులు అనుచరులు అప్రమత్తం కావడంతో సమస్య అక్కడితో ముగిసింది. అయితే ప్రచారంలో భాగంగా ఐదు ఆరు వార్డులో జరుగుతున్న వీధుల్లో అడుగడుగునా ఇబ్బందులు ఏర్పాటు చేశారని. కత్తితో దాడి



పోలీసుల అదుపులో వున్న మహేష్

మిగతా 2 లో

# తిరుపతి ఎంపీ స్థానాన్ని మాదిగలకు కేటాయించాలి



నిరసన తెలుపుతున్న దృశ్యం

**మాదిగ సంఘాల డిమాండ్**

**తిరుపతిమంగళం, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా లో ఉన్న ఆరు యస్సీ రిజర్వుడు స్థానాలను అన్ని రాజ కీయ పార్టీలు మాలల కే కేటాయించడం పట్ల, పలు మాదిగ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. గురువారం నగరంలోని ఓ ప్రయివేటు హెూటల్లో నిర్వహిస్తున్న తి రుపతి పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల మేనేజ్మెంట్ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని బిజెపి నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా

మిగతా 2లో

**జగన్ ...**

# ఏం చేశారని సిద్ధం సభలు

**కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి**



వివరాలు 2 లో

మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (సాయంత్రం)
6.23 (శుక్రవారం)
సహెర్ (ఉదయం)
4.44 (శనివారం)

మొదటిపేజీతరువాయి....

### జగన్నినాదం

## జనమే జగన్...జగనే జనం...

ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతి ఇంటికి మంచి చేశాం,ఇంటి ఇంటికి మేలు చేస్తూ పిల్లల భవిష్యత్తు కోసం సత్యనిష్టతో పని చేసిన ప్రభుత్వం ఒక వైపు ఉంది.మూడు సార్లు అధికారంలో ఉండి అబద్ధం,మోసం, చెడు,చీకటిని గిఫ్ట్ ఇచ్చిన బృందం మన కళ్ల ముందు మరోవైపు కనిపిస్తున్నాయి.యుద్దంలో పచ్చమీడియా,దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలంతా చంద్రబాబు కలసి మీ బిడ్డ పై యుద్ధానికి వస్తున్నారు. ఇన్ని జెండాలు, పార్టీలు ఏకమవుతున్నాయి, కుతంత్రాలు, కుట్రలు జరుగుతున్నాయి.మే 13 న జరగబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి మీ బిడ్డకు తోడుగా నిలవాలని అభ్యర్థించారు. పేదలు, పిల్లలు, అక్కచెల్లమ్మలు, అవ్వాతాతలు, బడుగులు, బలహీనులు, మైనార్టీల తరపున నిలబడి, వీరిని రక్షించేందుకు మీరంతా సిద్ధమేనా,ధర్మాన్ని గెలిపించటానికి విలువలు, విశ్వసనీయతతో కూడిన రాజకీయనికి మీరంత సిద్ధమేనా అన్నారు.14 ఏళ్ల చంద్రబాబు పాలనలో మీకు, మీ ఇంటికి ఏం చేశాడో ఆలోచన చేయండి, మీ బ్యాంక్ ఖాతాలను గమనించండి, ఆయన పేరు చెబితే ఒక్కటైన స్కీం గుర్తవస్తుందా.. కనీసం మీ ఖాతాలో జమ చేసినట్లు ఒక్క రూపాయి కనిపిస్తుందా.. అదే మీ జగన్,.. మీ ఇంటికి, మీ గ్రామానికి ఏం చేశాడో చూసేందుకు ఏ గ్రామానికి వెళ్లిన కనిపిస్తాయి. సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,నాడు– నేడు ద్వారా రూపురేఖలు మారిన బడులు,క్వాలిటీ చదువులు, విలేజ్ క్లీనిక్, ఫ్యామిలి డాక్టర్, ఆరోగ్య సురక్ష ను చూసినప్పుడు ఎవరు తెచ్చారు అంటే గుర్తుకువచ్చేది మీ జగన్. మీ బిడ్డ.. ఇంటి ఇంటి పౌర సేవలను డోర్ డెలివరి చేస్తు పేదల ఆత్మగౌరవాలను నిలబెడుతూ.. అవ్వతాతలకోసం ఒకటవ తేది వచ్చేసరికి ఆ ఇంటికి వెళ్లి తలుపు తట్టి, అవ్వతాతల ముఖ్యంలో చిరునవ్వులు తీసుకువస్తున్న వాలంటీర్ వ్యవస్థను తెచ్చింది మీ జగన్.రూ 2.70లక్షల కోట్లు నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కటం, నేరుగా అక్కచెల్లమ్మల చేతుల్లో వెళ్లి పోవటం అంటే మధ్యలో దళారి వ్యవస్థ లేదు, లంచాలు లేవు, వివక్ష లేదు.. ఇవన్నీ కళ్ల ముందు కనిపిస్తున్నప్పుడు గుర్తు వచ్చేది మీ జగన్, మనసున్న ప్రభుత్వంగా పేదలు, అక్కచెల్లెమ్మలు, పిల్లలు, సామాజిక వర్గాలవారందరికి కనివిని ఎంగనట్లు ఇంతగా మేలు చేసినట్లు అర్థమై చంద్రబాబు కో ఎంతగా అక్కసు కక్కుతున్నారు చూస్తున్నారుగా. 130 సార్లు మీ బిడ్డ బటన్ నొక్కి సంక్షమం అందించాం.దేశంలో రూ. 3000 పింఛన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే ఇదే చంద్రబాబు హయంలో ఏ ఒక్క అక్కచెల్లమ్మకైనా కనీసం ఒక్క రూపాయి అందిందా, గతంలో జరగని విధంగా మీ బిడ్డ పాలనలో జరిగిందని ఆలోచన చేయమని కోరుతున్నా . వైకాపా అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చేతులు జోడించి అభ్యర్థించారు.

14 ఏళ్ల పాలనలో చంద్రబాబు నాయుడు ప్రజలకు చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఏ ఒక్క పని అయినా చేశాడా అని ప్రజలను ఆయన ప్రశ్నించారు. రేపు జరగబోయే ఎన్నికలలో తిరుపతి ఎంపీ గురుమూర్తిని. సులూరుపేట ఎమ్మెల్యే గెలివేటి సంజీవయ్యను. గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళిని. వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని. సత్యవేడు ఎమ్మెల్యే రాజేష్ ని. తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి మీ బిడ్డను ఆశీర్వదిస్తే ఇంతకన్నా మంచి పాలన అందిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చి ముగింపు చేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్లమెంటు స్థాయి నాయకులు పాల్గొన్నారు.

### వెలగపల్లి ఆధ్వర్యంలో

## చిట్టమూరు వైకాపా నాయకులు పలువురు భాజపాలో చేరిక



**చిట్టమూరు మేజర్ న్యూస్...**భారతీయ జనతా పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో పలువురు వైకాపా నాయకులు భాజపాలో చేరారు. చిట్టమూరు మండలానికి చెందిన పలువురు వైకాపా నాయకులకు భాజపా కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి తెలిపారు. గురువారం తిరుపతిలోని హొటల్ ఫార్చ్యూన్ లో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తిరుపతి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జ్, రాజ్యసభ ఎంపీ అరుణ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల నిర్వహణ కమిటీ కార్యక్రమంలో వెలగపల్లి ఆధ్వర్యంలో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించినట్లు శరత్ చంద్రారెడ్డి తెలిపారు.చిట్టమూరు మాజీ మండలాధ్యక్షులు వంకా రమణయ్య,గుణపాటి పాలెం మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎల్లసిరి వెంకటేశ్వర్లు గౌడ్, గుణపాడు మాజీ సర్పంచ్ గిరి, చిట్టమూరుకు చెందిన మైనారిటీ నాయకులు పఠాన్ రసూల్ ఖాన్ లతోపాటు 50 మందికి పైగా మండల వైకాపా నాయకులు పలువురు భాజపాలో చేరినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో భాజపా మండల సీనియర్ నాయకులు వెంకటసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకర రమణయ్య,పల్లం వెంకటయ్యలు పలువురున్నారు.

### షేక్ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో

## మేమంతా సిద్ధం సభకు తరలిన కోగిలి గ్రామస్తులు

**చిట్టమూరు మేజర్న్యూస్...**నాయుడుపేటలో నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు చిట్టమూరు మండలం కోగిలి పంచాయతీ నుండి తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.పేద,బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా మేమంతా సిద్ధమని సంఘీభావంగా సభకు తరలి వెళ్లినట్లు ఆయన తెలిపారు. మైనారిటీల సంక్షేమం,అభివృద్ధికి పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో ప్రణాళిక బద్ధంగా పని చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.2024 ఎన్నికల్లో గూడూరు,సూళ్లూరుపేట నియోజకవర్గాల అభ్యర్థులు మేరిగ మురళి,సంజీవయ్య,ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.మేమంతా సిద్ధం సభకు వైకాపా సీనియర్ నాయకులు సోమరాజు పల్లి రాఘవేంద్రరావు (చిట్టిబాబు) ,ఎస్ కె అబ్దుల్ రషీద్,కట్టుబోయిన చంద్రయ్య, షేక్ రహంతుల్లా,ఎస్ మహేంద్ర,కోగిలి సచివాలయ కన్వీనర్ ఎస్ కె ఖాదర్ వల్లి,కరీమున్నీసా,సోనియా,తాఫిక్ లతో పాటు పలువురు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.




## జగన్ ... ఏం చేశారని సిద్ధం సభలు



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి ప్రాంతంలో ఏం అభివృద్ధి చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలు నిర్వహిస్తున్నారని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ప్రశ్నించారు. శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ భవన్లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక శ్రీకాళహస్తి ప్రాంతంలో కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదన్నారు. ఇపుడు ఏ మొహం పెట్టుకుని జగన్ ఓట్లు అడగటానికి ఈ ప్రాంతానికి వస్తున్నారని తెలిపారు, అందుకే అభివృద్ధి చేసే వారు కావాలో కబ్జాదారులు కావాలో శ్రీకాళహస్తి ప్రజలు నిర్ణయించుకోవాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచించారు. ఇక ఏపీసీడ్స్ రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం జోక్యం చేసుకుని వారికి న్యాయం చేయాలన్నారు. అంతకు మునుపు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రెండు దశాబ్దాల కిందట జరిగిన ప్రత్యూష హత్య కేసు నిందితులకు తాను సహకరించానని శ్రీకాళహస్తిలో కొందరు వైసీపీ నేతలు ఆరోపించడం బాధాకరమన్నారు. ఆ సమయంలో తాను అమెరికా విద్య అభ్యసిస్తూ వ్యాపారాలు చేసుకునే వాడనని ఆయన చెప్పారు. తనపై ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. బొజ్జల కుటుంబం ఏనాడూ అవినీతి, అక్రమ, రౌడీయిజం రాజకీయాలు చేయలేదన్నారు. తన తండ్రిని విమర్శించే స్థాయి శ్రీకాళహస్తి వైసీపీ నేతలకు లేదన్నారు. ఇక ముస్లిం మైనార్టీలను కించ పరిచే విధంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తిలో ముస్లింలకు ఎన్నో సేవలు చేశారన్నారు. తన తండ్రి హయాంలో ఈద్గా, మసీదు, స్మశాన వాటికకు స్థలం కేటాయిం చా౦న్నారు. ఈ ఆస్తుల విలువ ఇపుడు సుమారు రూ.15 0కోట్లు ఉంటుందన్నారు. అయినా తాము ఏనాడూ ఈ సేవలు చేశామని చెప్పలేదన్నారు. సాయం చేసిన వారు మళ్లీ ప్రచారం చేసుకోకూడదన్నారు. ఒక చేయి సాయం చేస్తే. మరో చేతికి తెలియకూడదన్నారు. అపుడే దానికి సార్థకత ఉంటుందన్నారు. అయితే బియ్యపు మధు ఒక సారి టమోటాలు, కోడిగుడ్లు, చికెన్ పంపిణీ చేసి ఎపుడూ ప్రచారం చేసుకుంటున్నారని. ఇలా చేయడం వలన ముస్లింల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ఇది ముస్లింలు గుర్తించాలన్నారు. ఎవరు మంచి వారు అయితే వారికే ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు విజయకుమార్, చెంచయ్యనాయుడు, మిన్నల రవి, రవీంద్రనాథరెడ్డి, మునిరాజా నాయుడు, లక్కమనేని మధు, షాకీరాలీ, అస్మత్, బషీర్, పేట బాలాజీ రెడ్డి, రవీంద్రబాబు తదితరలు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## తిరుపతి ఎంపీ స్థానాన్ని మాదిగలకు కేటాయించాలి

. ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వాహ కుడు అరుణ్ సింగ్ విచ్చేశారు. విష యం తెలుసుకున్న మాదిగ సంఘాల నాయకులు హొటల్ వద్దకు చేరుకుని, ప్లకార్డ్స్ చేతపట్టి పెద్ద యెత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాదిగ మహా జన సంఘం నేత కరాటపు సుధాకర్ మాట్లాడుతూ ఉమ్మ డి చిత్తూరు జిల్లాలో ఉన్న 4అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థా నాలు యస్సీ రిజర్వుడుగా, ఉన్నాయని అయితే అన్ని రా జకీయ పార్టీలు 6 స్థానాలను కేవలం మాలల కే కేటాయించడం దారుణమని అవేదన వ్యక్తం చేశారు. అధికా రంలోకి వచ్చిన వంద రోజుల్లో యస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు మేలు చేస్తాం అని చెప్పిన బిజెపి, రెండు సా ర్లు కేంద్రంలో అధికారాన్ని చేపట్టి, మాదిగలను మోసం చేసిందని దుయ్యబట్టారు.కాగా తిరుపతి పార్లమెంట్ ని యోజక వర్గంలో మూడు లక్షలపై చిలుకు ఓటర్లు కలిగి ఉన్న మాదిగలకు బిజెపి సైతం ఒక్క సీటు కూడా కేటాయించడం దారుణమని, ఈ విషయాన్ని అన్నీ మాదిగ సంఘాలు ముక్త కంఠంతో ఖండిస్తున్నాయని తెలిపారు. కేవలం బీజేపీయే కాదని, జనసేన తెలుగుదేశం కాంగ్రెస్ వంటి పార్టీలు కూడా మాదిగలకు మొండి చెయ్యి చూపాయని ధ్వజం ఎత్తారు. తిరుపతి పార్లమెంట్ స్థానాన్ని మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, చివరిగా బిజెపి ఎన్నికల పరిశీలకుడు అరుణ్ సింగ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ మహాజన సంఘం, ఏపి యం ఆర్ పియస్ నాయకులు మణి, లోకనాథం, టియస్ మణి, సంతానం, ఆదేయ్య,ఉదయ్, కార్యకర్తలు తదితరులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

### రానున్నది తెలుగు ప్రభంజనం-డాక్టర్ థామస్

నియోజకవర్గంలో ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదరించి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి బ్రహ్మాండమైన మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. థామస్ ఆధ్వర్యంలో దేవర గుడిపల్లి కి చెందిన అగ్రహారం రాజాజీ ఆధ్వర్యంలో పలువురు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. డాక్టర్ థామస్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జీడీ నెల్లూరు జనసేన పార్టీ ఇన్చార్జ యుగంధర్, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువజన నాయకుడు గురుశాల కిషన్, చంద్, క్లస్టర్ ఇంచార్జ మోహన మురళి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు

### సుధీర్ రెడ్డిపై హత్యాయత్నం

చేసిన వ్యక్తిని పార్టీ శ్రేణులు నియోజకవర్గ అభ్యర్థి సుధీర్ రెడ్డి రెండవ పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేయించారు. ప్రచారంలో అడుగడుగున ఇబ్బంది పెడుతున్న వ్యక్తులపై తగు చర్యలు తీసుకుంటామని అవసరమైతే ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. దీనిని శ్రీకాళహస్తి వైఎస్ఆర్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు ఇదంతా ప్రచారం కోసం అని తెలుగుదేశం నాయకులు కావాలని దుష్ప్ర ప్రచారం చేస్తున్నారని తెలిపారు,

### అలిపిరిలో అన్నమయ్య మెట్లోత్సవం



ఈ సందర్భంగా డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ మాట్లాడుతూ, పూర్వం నుండి ఎందరో మహనీయులు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచి వెళ్లి స్వామివారి కృప కు పాత్రులయ్యారని, ఇలాంటి మెట్లో త్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫల మన్నారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి విచ్చేసిన దాదాపు 2000 మందికి పైగా భజన మ ండళ్ల సభ్యులు, ప్రముఖ సంగీత కళాకారులు భజనలు చేసుకుంటూ సప్తగిరులను అధిరోహించి స్వామివారిని దర్శించుకుంటారని చెప్పా రు. ఏప్రిల్ 5వ తేదీన శుక్రవారం సాయంత్రం తిరుమలలోని నారా యణగిరి ఉద్యానవ నంలో సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం ఉం టుందని వివరించారు.

**ఆకట్టుకున్న సంకీర్తనల గోష్టిగానం :**ముందుగా ఆలిపిరి పాదాల మండపం వద్ద అన్నమాచార్య వంశీయులు మెట్లపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం చేపట్టారు. ఇందులో 'బ్రహ్మ కడిగిన పాదము.భావములోన బాహ్యమునందును..., ఎంతమాత్రమున ఎవ్వరు దలచిన అంతమాత్రమే నీవు..., పొడగంటిమయ్య నిన్ను పురుషోత్తమా. కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు వాడు....." కీర్తనలున్నాయి. భక్తులు పరవశించి గోష్టిగానంలో పాలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గోవిందరాజ స్వామి ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక హరినారాయణాచార్యులు, రాఘవ అన్నమాచార్యులు ఇతర అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ లబ్దికోసం తెరపైకి వాలంటీర్ల వ్యవస్థ

### రానున్న ఎన్నికల్లో ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి రావడం తధ్యం - బిజెపి నేత కోలా ఆనంద్,



మాట్లాడుతున్న కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఖచ్చితంగా ఓటమి పాలు చెందడం తధ్యమని రాష్ట్ర బీజేపీ సెక్రటరీ జోస్యం చెప్పారు. ఆయన శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో బస్ యాత్ర చేస్తున్నది , నరేంద్రమోదీ నిర్మిస్తున్న జాతీయ రహదారిపై బస్ యాత్ర చేస్తూ, నేను అభివృద్ధి చేస్తున్ననని చెప్పడం హాస్యపదంగా ఉందని కోలా ఆనంద్ ఎద్దేవాచేశారు. మీరు రాష్ట్రానికి చెందిన రోడ్లు ఆర్ బి, పంచాయతీ రోడ్లు మీద బస్ యాత్ర చేస్తే తెలుస్తుంది ఈ 5 సం.రాలు ఎలా అభివృద్ధి జరిగిందని? అదేవిధంగా మీరు బస్ యాత్ర చేస్తున్న మార్గంలో శ్రీకాళహస్తి నందు ఉన్న స్కిట్ కళాశాల చూస్తే తెలుస్తుంది? వైసీపీ ప్రభుత్వ వైఫల్యం గుంరించి? అని కోలా ఆనంద్ తీవ్రంగా విమర్శించారు. మీరున్న కొంత కాలం కూడా సకాలంలో అవ్వాతాతల పింఛను బడ్జెట్ విడుదల చేసి, గ్రామ, పంచాయతీ స్థాయి ప్రభుత్వ అధికారుల ద్వారా పంపిణీ చేయాలని హితవు చెప్పారు. ఏప్రిల్ 6 వ తారీఖున భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు పట్టణంలో నాలుగు మాడా వీధుల్లో జరుగు ర్యాలీకి నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా నాయకులు ఎస్వీ రమణ, రాష్ట్ర మహిళామోర్చా నాయకురాలు చాగణం శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, అధ్యక్షులు గరికపాటి రమేష్, కునాటి నాగరాజు, వేదం కృష్ణయ్య, కార్యదర్శులు మద్దు వాసు యాదవ్, కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢీల్లీ కుమార్, కందాటి మునిరాజ, కేతినేని బాలాజీ నాయుడు, పోలి సత్యనారాయణ, మోదు గుల నాగరాజు, ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, మన్న సముద్రం చెంగల్రాయ రెడ్డి, పార్టీ సీనియర్లు జీవి ఆమర్నాధ్, కన్నా వేంకటేశ్వర్లు, ధర్మయ్య యాదవ్, ఇమ్మిడిశెట్టి మోహన్, జి. యతీష్, పగడాల ప్రతాప్, గాండ్ల శివ కుమార్, పెద్దదాసరి శివారెడ్డి, వంటరి వెంకటేష్, సుబ్రమణ్యం రాజు, నాగమల్లి గోపి, చొక్కాని రవిచంద్ర, కాశీ రాజనాల, పుచ్చకాయల రమేష్, సింగమాల కుమార్, తానికొండ్ల భరత్, గిధర్ సాయి, నాని, షేక్ అబ్దుల్లా ఖాన్, తుమ్మిల్లా ఖాన్, తిరువీధుల రాజా, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు,

## డాక్టర్ బత్తయ్య నాయుడుకి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి
### శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ డిమాండ్



నిరసన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసిన డా. యస్.బత్తేయ్య నాయుడు కి శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ శాసన సభ టికెట్ విషయంలో చాలా అన్యాయం జరిగింది, రాష్ట్రంలో పార్టీఏ కార్యక్రమం కాల్ చేసిన ముందు జరిగేది శ్రీకాళహస్తిలోనే అటువంటి స్థానిక నాయకుడిని కాదని మహాశివరాత్రికి వచ్చే ఖర్జూరపు బండి వాళ్లను నమ్మి టికెట్ ఇవ్వడం చాలా దారుణం వెంటనే ఈ నిర్ణయం వెనక్కి తీసుకుని స్థానిక నాయకుడు డా. బత్తేయ్య నాయుడుకి శ్రీ కాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు టికెట్టు కేటాయిం చా లని తీర్మానిస్తూ పార్టీ కేడర్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహి ంచింది,ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు బి.వీ. శేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు టీ.శివకుమార్, బీసీ సెల్ జి ల్లా నాయకులు యం. వెంకటముని, జిల్లా ఎస్సీ సెల్ నా యకులు ఇంద్రగోపి, ఓసి సెల్ నాయకులు శెట్టిపల్లి శివ, నా గూ రయ్యా, వీర రాఘవరెడ్డి, ఏర్పేడు మండలఅధ్యక్షుడు వడివేలు మొదలు, కాళహస్తి మండల అధ్యక్షుడు గురవయ్య, తొట్టంబేడు అధ్యక్షుడు కేశవులు, సురేష్, మోహన, భాస్కర్ శ్రీకాళహస్తి మహిళా అధ్యక్షురాలు ఎస్. వాణి, మైనార్టీ సెల్ అధ్యక్షురాలు వానమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు జి. మంజుల పాల్గొన్నారు,

## సుబ్రహ్మణ్యం నాయుడు సేవలు మరువలేనివి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :**కార్వేటినగరం మేజర్ పంచాయతీ విజయ మాంబాపురం గ్రామం సుబ్రహ్మణ్యం నాయుడు సీనియర్ నాయకుడు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి జనసేన నియోజకవర్గ బాధ్యతలు యుగంధర్జనసేన తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ థామస్ గారి సోదరులు నిధి జిల్లా సంయుక్త కార్యదర్శులు రాఘవ, ప్రోగ్రాం కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, గోపిశెట్టిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చెల్లయ్య, మరియు టిడిపి,జనసేన పార్టీ నాయకుల పూలమాలవేసి నివాళులర్పించారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్న్యూస్):** కార్వేటి నగరం పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్రతం, కుంకుమా ర్చనలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆ లయం దర్శించిన భక్తులకు ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధానకార్యదర్శి చంద్రారెడ్డి, ఉపా ధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అ ధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎం.ఆర్ ఎంటర్ప్రైజెస్ అధ్వర్యంలో
## ఫాక్స్ లింక్ సంస్థలో ఉద్యోగ అవకాశాలు

**రేణిగుంట, మేజర్న్యూస్:**తిరుపతి జిల్లా రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయ సమీపంలో ఉన్న ఆర్ ఎంటర్ప్రైజెస్ అధ్వర్యంలో యువతలకు (అమ్మ యిలకు) ఫాక్స్ లింక్ సంస్థలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నట్టు లోకేష్ రెడ్డి గురువారము పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ వయస్సు: 19నుండి 25 లోపల ఉన్న వారికి జీతం 13,415- ఇస్తూ, బస్సు , భోజన సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఈ నంబర్లను,లోకేష్ రెడ్డి 9000507004, చందా కుమారి, 9963627221 సంప్రదిస్తూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన కమిషనర్ డా.జె.అరుణ

### అమినిటీ కార్యదర్శికి షోకాజ్ నోటీస్ జారీ



పారిశుద్ధ్య పనులను తనిఖీ చేస్తున్న కమీషనర్

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్:** నగరంలో నీటి సరఫరా, పారిశుద్ధ్య పనులను నగర కమిషనర్ డా. జె అరుణ గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలో కట్టమంచి పరిధిలో పలు వీధుల్లో కమిషనర్ పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. పలు వీధుల్లో డ్రైనేజీ కాలవలను పరిశీలించిన కమీ షనర్ కాలువల్లో పూడిక మట్టిని తొలగించాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. పెరుమాళ్లగుడి వీధిలోని మురుగు నీటి కాలువలో మురుగు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో కాలువ లెవలింగ్ పనులు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య పనుల్లో ఎక్కడా నిర్లక్ష్యం వద్దని అధికారులను, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. వార్డుల్లో నీటి సరఫరాపై ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశించారు. 4వ వార్డు పరిధిలో నీటి సరఫరా పర్యవేక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డు అమినిటీ కార్యదర్శి జ్యోతికి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. వార్డు స్థాయిలో అప్పగించిన పనులను వార్డు కార్యదర్శులు పక్కాగా నిర్వహించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. అనంతరం నగరంలోని ప్రధాన కూడళ్లు, ప్రధాన రహదారుల పరిధిలో పారిశుద్ధ్య పనులను కమీషనర్ పరిశీలించారు. కమీషనర్ వెంట ఇన్చార్జి ఎంహెచ్వో చిన్నయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహ,వార్డు కార్యదర్శులు ఉన్నారు.

## జిల్లాలో అన్ని సీట్లను కైవసం చేసుకుంటాం

### టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కంచర్ల శ్రీకాంత్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** 2024 సార్వత్రిక ఎన్నికల్లో చి త్తూరు జిల్లాలోని ఒక పార్లమెంట్ స్థానంతో పాటు అన్ని అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటామని టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు ఈ మేరకు ఆయన గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుప్పం నియోజకవర్గంలో టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడును ఓడించేందుకు విఫల యత్నం చేస్తోందని తెలిపారు. అయితే రానున్న ఎన్నికల్లో చంద్ర బాబు నాయుడు లక్ష ఓట్లకు పైగా మెజారిటీతో గెలుపొందడం అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో ఎన్నడూ తమ పార్టీ విజయం సాధించని స్థానాలను సైతం ఈ ధఫా ఎన్నికల్లో గె లుచుకోబోతున్నామన్నారు. కుప్పానికి నీళ్లు ఇచ్చామని చంకలు గుద్దుకుంటున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత నీళ్లు ఎక్కడ పారుతున్నాయో తెలపాలని డిమాండ్ చేశారు. చం ద్రబాబు సీఎం జగన్ రెడ్డి సంత నియోజకవర్గమైన పులివెం దులకు నీళ్లు ఇచ్చిన ఘనత తమ పార్టీ అధినేత చంద్రబా బునా యుడుదే అన్నారు. కుప్పం గెలుస్తామని బీరాలు పలుకుతున్న వైకాపాశ్రేణులకు దమ్ము, ధైర్యం ఉంటే తమ నాయకుడు చంద్రబా బు నాయుడును ఓడించాలని సవాలు విసిరారు. ఈ సమావేశంలో ఆ చిత్తూర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరే టర్ వికే వసంత్ కుమార్ పాల్గొన్నారు.

# తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసుని కలిసిన మండల నాయకులు



అరణిశ్రీనివాసుని కలిసిన మండలనాయకులు

**కార్వేటినగరం,మేజర్న్యూస్ :** కార్వేటినగరం మండలానికి చెందిన బిజెపి నాయకులు తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు నాయకులు కలిసి ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ తిరుపతి నందు గెలిపించు మన వంతు కృషి నూటికి నూరు శాతం చేస్తామని తెలియజేస్తూ, మన బలిజ సోదరుల తరపున గౌరవ అభినందనలు మరియు ఆత్మీయ కలయిక జరిగినది.రాయలసీమలో కేవలం రెండు సీట్లకే పరిమితమైన మన సామాజిక వర్గపు అభ్యర్థులలో శ్రీ అరణి శ్రీనివాసులు గారు ఒకరు. వీరిని తప్పక మనము గెలిపించుకోవలసిన గురుతర బాధ్యత మనకెంతో ఉంది. తిరుపతి నియోజకవర్గం మనకు తల్లి లాంటిది, మన బంధువులు, మన స్నేహితులు మన సామాజిక వర్గపు వా రు, మన చదువులు, ఉద్యోగాలు, పెళ్లిళ్లు ఇలాంటివి ఎన్నో మన నిత్యజీవితంలో, మనతో తిరుపతికి విడదీయ రాని బంధం తరతరాలుగా ఏర్పడి ఉంది.ఇంతటి బాంధవ్యాలు, పరిచయం ఉన్నటువంటి మనకు, తిరుపతి నందు మన వారిని మరియు మన స్నేహితులను కలసి, ఈ ఎన్నికలలో మన అభ్యర్థిని గెలిపించుకోవడం ఏమంత కష్టమైన పని కాదు.కాకపోతే కాస్తంత శ్రద్ధ, బాధ్యతతో కూడినటువంటి ప్రణాళికలతో, ప్రతి వ్యక్తి నిబద్ధతతో పనిచేసినట్లైతే, తప్పకుండా విజయం సాధిస్తాం.ఈ కార్యక్రమమునకు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి ప్రసాద్, నరసింహులు, జ్యోతి కృష్ణ మోహన్, వెంకటేష్, కుమార్ స్వామి, హరిబాబు చిరంజీవి, దాము యోగేశ్వర్, సుధాకర్, యతేశ్వర్, భాను మునిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# గుండాలయ్య కుటుంబానికి కృపా లక్ష్మి పరామర్శ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం మొండి వెంగనపల్లి పంచాయతీకి చెందిన నెమల గుంట గ్రామంలోని గుండాలయ్య బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు. సమాచారాన్ని తెలుసుకున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి కృపా లక్ష్మి గురువారం ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామ ర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వ పరంగా మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు చలంపాళ్యం సుకుమార్, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, వైసిపి మాజీ పార్టీ అధ్యక్షుడు పేట ధనుంజయ రెడ్డి,సంత బైలు మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న కృపా లక్ష్మి

## క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నతస్థాయికి ఎదగవచ్చు



మాట్లాడుతున్న ఎంఈవో

**కార్వేటినగరం,మేజర్‌న్యూస్:** విద్యార్థిని విద్యా ర్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థా యికి ఎ దగవచ్చని మండల విద్యాశాఖ అధికా రులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, అ న్నారు. కార్వేటిన గరంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ ఉన్నత పాఠ శాలలో 12వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల డై రెక్టర్ దిలీప్ కుమార్, ధనంజయ రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్న స్థాయికి ఎదగోచ్చని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ విద్యను కష్టంతో పాటు కాకుండా ఇష్టంతో చదివి సెల్ ఫోన్లు దూంగా ఉండాలన్నారు. అనంతరం సాం స్కృ తి కార్యక్రమాలు నిర్వహించారు. డైరెక్టర్లు వెం కటేష్ పురుషోత్తం ప్రధానోపాధ్యాయులు మహే శ్వర రాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా

**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పం నియోజకవర్గ పరిధిలోని నిరుపేద ముస్లిం మహిళలకు బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 150 ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా అందజేసినట్లు బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బీసీ నాగరాజ్, ట్రస్టు సభ్యులు శాంతా నాగరాజ్, సాగర్ రాజ్ తెలిపారు.


రంజాన్ తోఫాను అందచేస్తున్న దృశ్యం

# మైనార్టీలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ

**మతతత్వ రాజకీయాలకు పెట్టింది పేరు..జగన్ రెడ్డి**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా**


మాట్లాడుతున్న గాజులఖాదర్ భాషా

**కుప్పం, మేజర్‌న్యూస్:** మతతత్వ రాజకీయాలకు పెట్టింది పేరు జగన్ రెడ్డి అని..మైనార్టీలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.గురువారం నాడు రామకుప్పం మండల పార్టీ కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. సెక్యులర్ భావాలకు వ్యతిరేకంగా ఉన్న బిల్లులను సపోర్టు చేయబోమని విజయసాయిరెడ్డి మా ట్లాడటం పచ్చి అబద్ధం అన్నారు. బిజెపి ఏ బిల్లు పెట్టిన పార్లమెంటులో వ్యతిరేకించబోమని డిసెంబర్ 20, 2019లో విజయ సాయి రెడ్డి పార్లమెంటులో వ్యాఖ్యలు చేశారని గడిచిన ఐదేళ్లుగా బిజెపి ప్రవేశపెట్టిన అన్ని బిల్లులను జగన్ రెడ్డి సమర్థించారన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం మైనారిటీలకు వ్యతిరేకంగా సిఏఏ జాతీయ పౌరసత్వసవరణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ముస్లిం మనో భావాలను పట్టించుకోకుండా స్వార్థ ప్రయోజనాల కోసం విప్ జారీ చేసి మద్దతు తెలిపారన్నారు.అంతేకాకుండా బిజెపితో ఐదేళ్లుగా అంట కాగుతూ మైనార్టీలకు మోసగించారు అన్నారు. తీరా ఎన్నికల సమయానికి మతతత్వ పార్టీలంటూ మత రాజకీయాలకు తెర తీస్తున్నారన్నారు. కేసుల మాఫీ కోసం కేంద్రంతో చట్టపట్టలేసుకున్నది మైనార్టీలు మర్చిపోరని చెప్పారు. గత ఐదేళ్లుగా మైనార్టీలు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని మైనార్టీ సబ్ ప్లాన్ ను నీరుగార్చారని షాదీ తోఫా లేదు రంజాన్ తోఫా లేదు హాజీ హౌస్ లకు తాళాలు వేశారు మసీదులకు షాదీ ఖానా లకు నిధులు ఆపదల చేశారని ఒకపక్క మైనారిటీలపై దాడులు పెరిగాయని వైసీపీ నాయకుల తీవ్ర ఒత్తిళ్లతో నంద్యాలలోని అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య, చిత్తూరు జిల్లా పలమనేరులో మిస్బా ఆత్మహత్య నరసరావుపేటలో ఇబ్రహీం హత్య కర్నూలు జిల్లా ఎర్రబడు గ్రామంలో హాజీరా మానభంగం మరియు హత్య ఇలాంటివి తెలుగుదేశం ప్రభుత్వంలో ఎప్పుడు జరగలేదని తెలిపారు.మత సామరస్యం శాంతి యుతం ముస్లిం మనోభావాలు దెబ్బతీయకుండా కాపాడిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో హిందూ ముస్లిం క్రైస్తవ జైనుల యొక్క సాంప్రదాయాలను గౌరవిస్తూ వారి మనోభావాలను దెబ్బతీయాకుండా కాపాడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు.పొత్తులతో సంబంధం లేకుండా మైనార్టీల జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మునుస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ రఫీ, యూనిట్ ఇంచార్జ్ పట్నారాయణ, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి సలాం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మునఫ్, ఆదిల్ బీసీ సెల్ అధ్యక్షులు వేలు, బిసి సెల్ నియోజకవర్గం కార్యదర్శి వెంకటరమణ, తెలుగు యువత అధ్యక్షుడు విశ్వనాథ్, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోట గ్రామ సచివాలయాల వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా


రాజీనామాలను అందచేస్తున్న దృశ్యం

**కోట,మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండలం కోట గ్రామ సచివా లయాలలో విధులు నిర్వహిస్తున్న 24 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా మూకుమ్మడి రాజీనామాలు చేశారు. గురువారం వారు రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు సమర్పించారు. ఈ సందర్భంగా వాలం టీర్లు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా ప్రజలకు సే వలందిస్తున్నామన్నారు. వృద్ధులు,వికలాంగులు, వితంతువులకు, రోగులు అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఇళ్లకే వెళ్లి పింఛన్లు అందజేశామే తప్ప మేము ఎలాంటి రాజకీయాలు చేయలేదన్నారు. నారాచంద్రబాబు నాయుడు వాలంటీర్ల మీద దురుద్దేశంతోనే తన సొంత మనుషుల చేత ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయించి విధుల నుంచి తప్పించారన్నారు. చంద్రబాబు నాయుడు వాలంటీర్లను గోనెసంచులు మోసే వాళ్లుగా.. ఇళ్లల్లో ఎవరూ లేనప్పుడు తలుపులు కొట్టే వాళ్ళ లాగా హేళ నగా అవమానపరిచారన్నారు. టిడిపి నాయకులు వాలంటీర్లను అవమానించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను గౌరవంగా పేదలకు, అవ్వ తాతలకు అంద చేశామన్నారు. ఆ సేవల నుండి వాలంటీర్లను తప్పించిన కారణంగా మనస్థాపంతోనే స్వచ్ఛందంగా తామంతా రాజీనామాలు చేశామ న్నారు.

## గోపాలన్న పాలన కోసం
# సైకిల్ గుర్తుకు ఓటు వేయండి

**ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**


ప్రచారంలో పాల్గొన్న బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 4,5,6వ వార్డులలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళ హస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ – జనసేన –బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటింటి ప్రచారానికి 4,5,6 వ వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. అదేవిదంగా నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ మిన్నల్ రవి, దసరాధచారి, తీర్థం వెంకటేశ్వర్లు, కంటా రమేష్,మునిరాజా యాదవ్,పెటా బాలాజీ, రామూర్తి, ఢిల్లీ బాబు, రాము, అనిల్,మణి, రామూర్తి, రాంబాబు, బాబు, సుబ్రహ్మణ్యం, సుజిత్, చెంగయ్య నాయకులు పాల్గొన్నరు.

## టీడీపీలో చేరిన యువ నాయకుడు రాజ్ కుమార్


పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండలం,గరిగచినేపల్లి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన యువ నాయకుడు రాజ్ కుమార్ గురు వారం నాడు టిడిపిలో చేరుతున్నట్టు ప్రకటించారు.ఈ సందర్భంగా కుప్పం మండల మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ లు టిడిపిలో చేరిన యువ నాయకుడిని పసుపు కండువాతో సన్మానించి పార్టీలోనికి సాదరంగా స్వాగతించారు. అనంతరం పార్టీలో నూతనంగా చేరిన యువ నాయకుడు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న చంద్రబాబు నాయకత్వంలో పని చేయాలని దళిత నాయకులు డాక్టర్ వెంకటేష్, కన్నన్ లు ఇచ్చిన పిలుపు మేరకు వారి వెంట చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ, ఆయన గెలుపుకు పనిచేయాలని నిర్ణయించుకుని టిడిపిలో చేరినట్టు తెలియజేశారు. ప్రధానంగా దళితుల అభ్యున్నతికి బాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన కార్యక్రమాలను, దళిత కులస్తులకు అందించిన సంక్షేమ పథకాలను గతంలో చూశామని, అదేవిధంగా భవిష్యత్తులో బాబు ముఖ్యమంత్రి అయిన పిదప ప్రత్యేకంగా దళిత సభ్యుల అభ్యున్నతికి చేపట్టబోయే కార్యక్రమాలను తెలియజేయడంతో ఆయనపై నమ్మకంతో టిడిపిలో చేరినట్టు తెలిపారు.

## పోలీస్ ఆంజనేయులు బొమ్మ ప్రతిష్ట


అన్నదానం చేస్తున్న దృశ్యం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం పోలీస్ స్టేషన్ సమీపంలో బిజెపి నాయకులు యువరాజు, రోహిత్ ఆధ్వర్యంలో ఆంజనేయులు బొమ్మను ప్రతిష్ట చేశారు. ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు హోమ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచి ఆలోచనలే విజయ సోపానాలు : స్వామి మిత్రానంద


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** స్వామి చిన్మయానంద ప్రముఖ శిష్యులు,చెన్నై చిన్మయ మిషన్ ఆధ్యాత్మిక గురువు స్వామి మిత్రానంద గురువారం శ్రీసిటీని సందర్శించారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్ కార్యక్రమాలు,ఈ ప్రాంత అభివృద్ధిపై వాటి సానుకూల ప్రభావం గురించి వివరించారు.భారీ ఉద్యోగాల కల్పన,విద్య వైద్య మౌలిక సదుపాయాల పెంపు,ఈ ప్రాంతవాసుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం పరిశ్రమవర్గాలతో కలసి శ్రీసిటీ చేస్తున్న ప్రయత్నాలను తెలియచేశారు.ఈ సందర్భంగా స్థానిక పరిశ్రమల సీఈఓల సమావేశంలో పాల్గొన్న స్వామి మిత్రానంద,పదేళ్ల క్రితం తన గత పర్యటనను గుర్తు చేసుకుంటూ,శ్రీసిటీ వేగవంతమైన పురోగతి,ఆర్థికంగా సామాజికంగా ఈ ప్రాంతంలో వచ్చిన అనూహ్య మార్పులను ప్రశంసించారు.విజయసాధనకు ఆత్మావలోకనం, సంతృప్తి,ఆనందం కీలకాంశాలుగా తన ప్రసంగంలో పేర్కొన్న ఆయన,వాటి ప్రాముఖ్యతను వివరించారు.భగవద్గీతను ప్రస్తావిస్తూ,కృతజ్ఞతా హృదయంతో విజయం కోసం తమ ప్రయత్నాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఆలోచనలే చర్యలుగా మారుతాయన్న స్వామిజీ, మంచి ఆలోచనలతో శ్రద్ధగా పని చేయడం ద్వారా గొప్ప ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.శ్రీసిటీ ఆర్థిక కార్యకలాపాలు మరియు ఆధ్యాత్మిక సాహితీ కార్యక్రమాలను ఉటంకిస్తూ,ఇది లక్ష్మీనారాయణ నిలయంగా అభివర్ణించారు.తమ పని ఒత్తిడిని నిలువరించడానికి,విజయ ప్రయత్నాలను సమర్థ వంతంగా కొనసాగించడానికి స్వామి మిత్రానంద సందర్శన తమకు ఎంతో స్ఫూర్తిదాయకం అంటూ పరిశ్రమ ప్రతినిధులు అభిప్రాయాలను వ్యక్తం చేశారు.స్వామిజీతో పరస్పర చర్చల ద్వారా తమ పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.పర్యటనలో భాగంగా స్వామి మిత్రానంద స్థానిక చిన్మయ విద్యాలయలో అదనపు భవన నిర్మాణం కోసం తలపెట్టిన భూమిపూజలో పాల్గొన్నా రు.శ్రీసిటీలో 2011 లో ఏర్పాటైన చిన్మయ విద్యాల యలో ప్రస్తుతం 1000 కి పైగా విద్యార్థులు వున్నారు. స్కూల్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉతీర్ణత సాధిం చారు. అథ్లెటిక్స్ సహా పాఠ్యేతర అంశాల్లోనూ విద్యార్థులు రాణిస్తున్నారు.చిన్మయ మిషన్ ట్రస్టీ ఒ.వి.నంబియార్, విద్యా సంచాలకులు సత్యమూర్తి, కరస్పాండెంట్లు ఉమా కళ్యాణం, గీతా మీనన్ స్వామీజీ పర్యటనలో ఉన్నారు.

## ఉపాధి పనులు వేగవంతం చేయాలి



**కోట, మేజర్‌న్యూస్:** ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన పను లు ముగించే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఏడిపి డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. గురు వారం మండలంలోని వెంకన్నపాలెం, తిమ్మనాయుడుపాలెం పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేశారు. గ్రామాల్లో పనులు జరిగే విధానాన్ని పరిశీలిం చారు. చట్టపరంగా చేసే పనులు వాటి నాణ్యతను పరిశీలించారు. తిమ్మనాయుడుపాలెం పం చాయతీలు రెండు కాలువలను రెండుగా డివైడ్ చేసి పనులు చేసుకోవడం గుర్తించారు. వేస విలో వ్యవసాయ పనులు తగ్గుతాయని దీనితో గ్రామాల్లో కూలీలు వలస వెళ్లకుండా వారిని గుర్తించి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ డాక్టర్ వరప్రసాద్, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ రమణ, జూనియర్ క్వాలిటీ ఆఫీసర్ నెల్లూరు ఖలీల్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## ఐటీడీపీ ఉపాధ్యక్షుడికి నేతల ఆర్థిక చేయూత



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఐటిడిపి ఉపాధ్యక్షుడు అయినటువంటి సుబ్రహ్మణ్యం గుండె నొప్పి కారణంగా స్థానిక సంకల్ప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తిరుపతి నగర సీనియర్ టిడిపి నేతలు ఊకా విజయ్ కుమార్, జెబి. శ్రీనివాస్‌లు గురువారం రోజున ఆసుపత్రికి వెళ్లి సుబ్రహ్మణ్యం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి బిల్లు ఖర్చుల నిమిత్తం ఒక లక్ష రూపాయలు ఆర్థిక చేయూత వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిని ఎవరినీ టిడిపి వదులుకోదని, తోటి నాయకులకు కష్టం వచ్చినప్పుడు కచ్చితంగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర కార్యదర్శి మహేష్, నాయకులు రఘురాం, అబ్దుల్లా, ముని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్య భౌతికకాయానికి నివాళులు



**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, తిరువణంపల్లె దళితవాడలో ఆకస్మికంగా మృతి చెందిన లక్ష్మయ్య భౌతికకాయంను గురువారం ఉదయం పూతలపట్టు టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను మురళిమోహన్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావు తనయుడు దగ్గుమల్ల సుధాకర్, మాజీ జెడ్పిటీసీ లతా బాబునాయుడు, తవణంపల్లె మండల మహిళ అధ్యక్షురాలు చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్ రాజన్‌కు గజమాలతో సత్కారం

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా సీఆర్ రాజన్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ఆ పార్టీ కార్యాలయంలో గజ మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించి ఏపికి మరొకసారి ముఖ్యమంత్రిని చేస్తామన్నారు. చంద్రబాబునాయుడు గెలుపు కోసం చిత్తూరు రూరల్ మండలంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ గెలుపుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, తెలుగు దేశం పార్టీ నాయకులు బాలకృష్ణమ నాయుడు, వెంకటేష్, హరి తదితరులు పాల్గొన్నారు.



# చిల్లకూరులో సీఎంకు ఘన స్వాగతం

### - కామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ
### - గజమాలతో స్వాగతం పలికిన కిలివేటి కామిరెడ్డి
### - కర్పూర హారతులతో స్వాగతం పలికిన మహిళలు
### - పెద్ద ఎత్తున పాల్గొన్న వైసీపీ నాయకులు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిల్ల కూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఘనమైన స్వాగతం లభిం చింది. ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటుచేసిన బస్సుయాత్ర గురువారం పెళ్ళాకూరు మండ లంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా మం డలంలోని చిల్లకూరు గ్రామం నందు ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్ రెడ్డికి ఘనమైన స్వాగతం పలికారు. నెలబల్లి నుండి గోమతి సర్కిల్ వర కు ప్రతి గ్రామంలో అడుగడుగునా భారీ ఎ త్తున ప్రజలు రోడ్లు మీదకి తరలివచ్చి సీఎం జగన్‌కు జన నీరాజనం పలికారు. చిల్లకూరు గ్రామంలో మహిళలు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. మండలంలోని 24 పం చాయతీల వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి సీఎం జగన్మోహన్ రెడ్డికి పెద్ద ఎత్తున జేజేలు కొట్టారు. సీఎం సీఎం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశా రు. అనంతరం చిల్లకూరు నుండి బైక్ ర్యాలీ తో నాయుడుపేట సీఎం సభకు తరలి వెళ్లా రు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియో జకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెలివేటి సంజీవ య్య, సుళ్ళూరుపేట వైసీపీ నాయకులు వేనా టి రామచంద్రారెడ్డి, మండల పరిషత్ అధ్య క్షులు పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, జేసీఎస్ కన్వీనర్ రఘు నాయుడు, నాయుడుపేట ఏఎంసి డైరెక్టర్ గుండాల సురేష్‌రెడ్డి, నాయుడుపేట ఏఎంసి వైస్ చైర్మన్ కట్టా బాలసుబ్రమణ్యం, యువ జన విభాగ అధ్యక్షులు ఓడూరు వినోద్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ చుట్టు గురవ య్య, నాయకులు పివి రమణారెడ్డి, లింగం నాయుడు, శ్రీపురం మునిరాజా, పసల రమ ణ, వీర కుమార్, దువ్వూరు సతీష్ రెడ్డి, బండి బాలు, సాగి జితేంద్ర, అట్ల గోపాల్, ఎల్లు మో హన్, అట్ల కిష్టయ్య, కన్నలి బాలాజీ మండల సోషల్ మీడియా సైనికులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఇంటింటి ప్రచారం



**రామకుప్పం, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గం నుండి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీ య అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అత్యధిక మెజార్టీతో గెలి పించి రాష్ట్రానికి మరొకసారి ముఖ్యమంత్రి చేయాలని కోరుతూ రామ కుప్పం పట్టణంలో గురువారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని కోదండరాం నగర్ కాలనీ మరియు రామ్ నగర్ కాలనీల యందు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ గతంలో రామకుప్పం పంచాయతీలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పనులను వివరించారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్య క్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, మాజీ ఏఎంసి ఉపాధ్యక్షుడు సీతాపతి మాట్లాడుతూ రామకుప్పం పట్టణంలో వందలా దిమంది నిరుపేదలు సొంత నివాస స్థలాలు లేక ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉంటే వైకాపా నేతలు పేదల కడుపు కొట్టి అక్రమమార్గాలలో ఇల్లు పట్టాల అమ్ముకొని అవినీతికి పాల్పడ్డారని తెలుగుదేశం పార్టీ అధి కారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్క రికి ఇంటి పట్టాలి ఇవ్వడం ఖాయమని వారికి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు అలివేలు శ్రీనివాసులు, టీవీ రవి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అక్బర్, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి సలాం సబ్ ,మండల మహిళా అధ్యక్షురాలు పద్మమ్మ ,ముఖ్య నేతలు బాలరాజు, సుబ్రి, బిఎస్ మంజునాథ్, డాక్టర్ సజ్జల సాగర్ రెడ్డి, శంకర్, నరసింహులు, ఆర్ మంజునాథ్, బరుగుల శీన, మునికృష్ణ బాబు, నిస్సార్ అహ్మద్, చలం తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జల వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి అభ్యర్థి కావాలనే నిరంతరం వైయస్సార్ పార్టీ కార్యకర్తలపై అబద్ధాలు చెప్పు తూ ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తున్నారని వైయస్సార్ పార్టీ నేత మల్లికార్జున గౌడ్ తిరుకాల పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లా డారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థి అయిన బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి పట్టణం 06 వార్డు నందు మహేష్ కుమార్ అనే ఆర్టీసీ ఎంప్లాయ్ తనపై హత్య ప్రయత్నం చేశారని ఆరోపణ చేస్తున్నారు. ఆయన మాట ల్లో అతను వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తని ఆరోపిస్తున్నారు. మహేష్ అనే వ్యక్తి మా వైకాపాకి ఎటువంటి సంబంధం లేదు. అతను పద్మశాలి సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తి, అతను వారి కు టుంబ సభ్యు లు తెలుగుదేశం పార్టీకి సానుభూతిపరులే. ప్రత్యర్థి పార్టీ నాయకులు మా పార్టీపై, నాయకులపై నిందారోపణలు చేయడం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలీసు శాఖ వారు ఈ ఆరోపణలపై నిష్పక్ష పాతంగా విచారణ జరిపి నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని మా వైకాపా తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం. ఇలాంటి భౌతిక దాడులు మా పార్టీ కూడా తీవ్రంగా ఖండిస్తుంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు రాజకీయ పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని విచక్షణతో ఆరో పణ చేయాలి. అవాస్తవాలతో నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టిం చకూడదు. మీరు గెలవడానికి ప్రత్యర్థి పార్టీపై ఆరోపణలు చేస్తారా, నిందలు వేస్తారా, హత్యా రాజకీయాలు మా పార్టీ సంస్కృతి కాదు. పోలీసు శాఖ వారు త్వరగా విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని కోరారు.



## సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న మురళీమోహన్

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, కొండేటివాండ్లవూరు గ్రామంలో బెంగుళూరుకు చెందిన బిల్డర్ సుకుమార్ చిన్నాన్న రవీంద్రనాథ్ నాయుడు నిర్మించిన నూతన గృహ ప్రవేశంకు పూతలపట్టు టిడిపి, జనసేన, బిజేపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ హాజరయ్యారు. గృహ ప్రవేశం సందర్భంగా రవీంద్రనాథ్ నాయుడును కలిసిన మురళిమోహన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గృహ ప్రవేశం అనంతరం అక్కడ నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో మురళిమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు టిడిపి, జనసేన, బిజేపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్, బంగారుపాళ్యం మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, బిల్డర్ సుకుమార్, మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు వంశీ, సీనియర్ నాయకులు సూరి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన మాజీ సర్పంచ్ వాకాటి సంపత్



**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి హొటల్ పార్థున్ నందు భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, గూడూరు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు సమక్షంలో గురువారం వాకాడు మండలం నిడుగుర్తి పంచాయతీ మాజీ సర్పంచ్. సంపత్ కుమార్ బీజేపీలో చేరారు.

## నూతన పార్లమెంటు అధ్యక్షులు సిఆర్ రాజన్‌కు శుభాకాంక్షలు



**ఐరాల, మేజర్‌న్యూస్:** నూతన పార్లమెంటు అధ్యక్షులు సి. ఆర్.రాజన్‌కు పూతలపట్టు టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సి.ఆర్.రాజన్ ప్రమాణస్వీకార మహోత్సవంలో మురళీమోహన్ పాల్గొన్నారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పదవులు మరిన్ని అలంకరించాలని ఆకాంక్షించారు. సి.ఆర్.రాజన్ లాంటి వ్యక్తులు అధ్యక్ష హోదాలో ఉండటం మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని మురళిమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు టిడిపి, జనసేన, బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి పాల్గొన్నారు.

## వలంటీర్లు రాజీనామా చేయాల్సిన అవసరం లేదు

**– తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్**



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని గ్రామ సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న గ్రామ వాలంటీర్లు రాజీనామాలు చేయాల్సిన అవసరం లేదని తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం జలీల్ అహ్మద్ మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పేదలకు అందజేస్తున్న వాలంటీర్లను రాజీనామాలు చేయమని తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు చెప్పలేదన్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు లోబడి వాలంటీర్లను విధుల నుండి తాత్కాలికంగా పక్కన పెట్టింది అన్నారు. అంతే తప్ప వారిని శాశ్వతంగా విధుల నుండి ఎవరు తొలగించ లేదన్నారు. వైసీపీ నాయకుల మాటలు విని మీరు మోసపోవద్దని రాజీనామాలు చేయొద్దని తెలుగుదేశం పార్టీ తరపున మేము విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఎలాంటి అపోహలకి, అనుమానాలకి తావు లేకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యధావిధిగా వలంటీర్లను కొనసాగిస్తామన్నారు.వారికి ఇచ్చే గౌరవ వేతనం మరింతగా పెంచి వారికి సముచిత స్థానం కల్పిస్తామని జలీల్ అహ్మద్ తెలిపారు. ఈయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి , టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక న్యూ ఇందిరా నగర్ ఎయిర్ బైపాస్ రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శ్రీచైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీ దశలోకి, ప్రైమరీ నుండి హైస్కూల్ దశలోకి వెళ్లే విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపి అవగాహన కల్పించే విధంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీచైతన్య పాఠశాల ప్రధాన కార్యనిర్వహణ అధికారి ఏ జి ఎం సురేష్, ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.సరోజమ్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్ మాట్లాడుతూ ప్రపంచాన్ని అన్లాక్ చేయడానికి విద్య కీలకం అని, స్వేచ్ఛకు పాస్పోర్ట్ విద్య అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి, చారుమతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం



**కోట, మేజర్‌న్యూస్:** కోట క్రాస్ రోడ్‌లో అక్రమంగా మద్యం తరలిస్తున్న కోట గ్రామానికి చెందిన దాసరి సుకుమార్ ( 25) ఇంగిలాల కోటయ్య ( 60) లను గురువారం పోలీసులు పట్టుకున్నారు. పట్టుపడ్డ వారి నుండి 12 ఫుల్ బాటిల్స్‌ను, స్కూటీని పోలీసులు స్వాధీన పరుచుకొన్నారు.

# టీడీపీతోనే ముడిపడిన యువకుల భవిష్యత్తు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మార్పు రావాలంటే ఈ ప్రభుత్వం పోవాలి. ఎంతో మంది రైతులు, మహిళలు, యువత తెలుగుదేశం పార్టీ కోసం ఎదురుచూస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు నా తండ్రి పులివర్తి నానితోనే సాధ్యం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో నిలిచిపోయిన పనులన్నీ పూర్తి చేసుకుందామని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. గురువారం ఆయన మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం మండలం, గంగిరెడ్డిపల్లె పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ,జనసేన, బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. టీడీపీతో యువత భవిష్యత్తు ముడిపడి ఉందని, ఐటీ సెక్టార్‌తో పాటు వేల కంపెనీలు రాష్ట్రానికి తెచ్చి లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేసి యువకుల జీవితాల్లో చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని గుర్తు చేశారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటికీ ఉన్నత చదువులు చదివిన యువత జీవితాలను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసం చేశారని, ప్రైవేటు, ప్రభుత్వ సెక్టార్లలో ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా యువత జీవితాలను అంధకారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని, నియోజకవర్గంలో నా తండ్రి పులివర్తి నానిని ఎమ్మెల్యే చేసి రాష్ట్రంలో సంక్షేమం, సంపూర్ణ అభివృద్ధితో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్న బాబు, ఢిల్లీ నాథ్ రెడ్డి,మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, ఉమాపతి నాయుడు, జెడి జగన్,కొరహరి హరి ప్రసాద్ నాయుడు, నరసింహారెడ్డి, రావిరెడ్డి, సురేంద్ర నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, మధు రాయల్, మధుసూదన్ రెడ్డి, రమణారెడ్డి, సోమశేఖర్ శెట్టి, రంజిత్ కుమార్ రెడ్డి, ఎస్సీ నాయకులు రవి, చిరంజీవి, హరి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక బైరాగి పట్టెడలోని బాబు జగజ్జీవన్ రామ్ భవన్ లో శుక్రవారం నిర్వహించే జగజ్జీవన్ రామ్117వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని బాబు జగజ్జీవన్ రామ్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి. వెంకటరత్నం పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో జయంతి వేడుకల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. దేశ మొట్టమొదటి ఉప ప్రధానిగా పనిచేసి దళితుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తి అని ఆయన జయంతి వేడుకలను అత్యంత వేడుక నియమించుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. జయంతి ఉత్సవాలలో భాగంగా ముందుగా బైరావపట్టడిలోని బాబు జగజీవన్ రావు పార్కులోనున్న జగజ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల సమర్పించి అక్కడ నుంచి ర్యాలీగా బాబు జగజీవన్ రామ్ భవనం వరకు సాగనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాలు చేపడుతున్నట్లు ఈ ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవాల అనంతరం అరుంధతి ఫౌండేషన్ ద్వారా పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ను అందించి వారిని ప్రోత్సహిస్తామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. జయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షులు బి. రాజు, మాసారపు గోపి, జాయింట్ సెక్రెటరీ జి. గంగులయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కారమంచు మధు పాల్గొన్నారు.



**జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ నాయకులు**

## ఒకరిని చంపిన వారిని నెల రోజులైనా అరెస్టు చేయరా?



**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** మండలంలోని టేకు మంద గ్రామానికి చెందిన పురుషోత్తంను బంధువులకు పొలం తగాదా ఉందని గత నెలలో బావి దగ్గర గొడవలో అదే గ్రామానికి చెందిన రమేష్, ఝాన్సీ, చిట్టెమ్మ, రాజకుమార్, శివయ్య, రంగమ్మ అందరూ కలిసి తీవ్రంగా కొట్టడంతో పురుషోత్తం స్పృహ లేకుండా పడిపోవడంతో వెంటనే అతన్ని కుటుంబ సభ్యులు బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో వారిపై పిర్యాదు చేశామని మరుసటిరోజు పురుషోత్తం అస్వస్థతకు గురికావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి స్విమ్స్‌కు తరలించామని అక్కడ చికిత్స పొందుతూ మరణించాడని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం కూడా జరిగిందని నెలరోజులు అవుతున్న దౌర్జన్యం చేసి చావుకు కారణం అయిన వారిని అరెస్టు చేయలేదని వాళ్ళు ఇంతకు ముందు కూడా ఇలానే దౌర్జన్యం చేస్తుండేవారని దానిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని మాకు న్యాయం జరగలేదు కాబట్టి విలేకరులను ఆశ్రయించామని ఇకనైనా వాళ్ళను అరెస్టు చేసి మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.దీనిపై స్థానిక సిఐని విలేకరులు చరవాణీ ద్వారా అడగగా కేసు విచారణలో ఉందని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సుబ్బరాజు బోరు స్థలంపై విచారణ



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సుబ్బరాజు బోరు స్థల వివాదానికి సంబంధించి గురువారం రేణిగుంట పంచాయతీ కార్యాలయానికి విచ్చేసిన డీఎల్‌పోఓ ప్రభురెడ్డి విచారణ చేపట్టారు. వివరాల్లోకెళ్తే రేణిగుంట గ్రామపంచాయతీ కార్యదర్శి పై విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్. విచారణ నిమిత్తం విచ్చేసిన ఆయన పంచాయతీ స్థలం, ప్రైవేట్ వ్యక్తి స్తలం అన్న వివాదానికి సంబంధించి రేణిగుంట మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు రావణన్ హైకోర్టుకు వెళ్లడం పై కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావణన్ ఆధ్వర్యంలో కార్యాలయంలో పత్రాలు తనిఖీ చేసి అనంతరం సుబ్బరాజులు బోర్ బావి స్థలాన్ని సందర్శించినారు. అనంతరం ఈ వివాదానికి సంబంధించి అధికారులకు పూర్తి నివేదిక అందిస్తామని తెలిపారు.

## అంధకారంలో ప్రభుత్వ ఆసుపత్రి...



**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** ప్రజలకు ఆరోగ్యాన్ని సమకూర్చేవి ఆసుపత్రులు, ప్రాణంపోయే స్థితిలో ప్రాణాలు కాపాడేవారి వైద్యులు అలాంటి సర్కారు వైద్యశాల ల్లో ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందుకు నిదర్శనంగానే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వచ్చే రోగులు పలు సమస్యలు చవిచూస్తున్నారు. 24 గంటలు వైద్య సేవలు అందించే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలకత్తా– చెన్నై జాతీయ రహదారి ప్రక్కనే ఏర్పాటు చేయడంతో అనేక మంది రోగులు వైద్య సేవలు సద్వినియోగం చేసుకుంటున్నారు. పగలు ప్రాథమిక కేంద్రం పరిసరాలు రోగులకు సౌకర్యంగా ఉన్నా! సూర్యాస్తమయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంధకార బంధురంగా మారుతుంది. విద్యుత్ పాలు పనిచేయక మొరాయించడంతో ఆసుపత్రి పరిసరాలు చీకటి మధ్యలో ఉంటుంది.



భాద్యతలు స్వీకరించిన సిఆర్ రాజన్‌ను ఘనంగా సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

# చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడుగా సిఆర్ రాజన్ బాధ్యతలు స్వీకరణ

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సిఆర్ రాజన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక కొంగారెడ్డిపల్లిలోని జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయం ఆయన స్థానిక దొడ్డిపల్లి లోని సప్తకన్నికల ఆలయంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజ నిర్వహించి అక్కడి నుంచి జిల్లా పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో టీడీపీ జనసేన బిజెపిలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలను అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియా తో మాట్లాడుతూ జిల్లాలోని టిడిపి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తానన్నారు అదే విధంగా తమ పార్టీ శ్రేణులతో పాటు పార్టీ మిత్రపక్షాలైన జనసేన, బిజెపి నాయకుల సహకారంతో జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలను ఎంపీ స్థానాలను విజయం సాధించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బిజెపి చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ ఇతర టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సప్తవర్ణ-శోభితం శ్రీ కల్యాణ వేంకన్న పుష్పయాగం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం కన్నులపండుగగా నిర్వహించారు. 12 రకాల పుష్పాలు, 6 రకాల ఆకులతో స్వామివారికి పుష్పయాగాన్ని నిర్వహించారు. చామంతి,



రోజాలు, గన్నేరు, సంపంగి, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, తామర, కలువ, మొగలిరేకులు, మాను సంపంగి పుష్పాలు, తులసి, దవనం, మరవం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను ఉపయోగించారు. పుష్పయాగానికి 3 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారు. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పుష్పాలు విరాళంగా అందాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, గార్డెన్ మేనేజర్ జనార్ధన్ రెడ్డి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు చెంగల్రాయులు, వెంకటస్వామి, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టిందే టీడీపీ ప్రభుత్వం

## - టీడీపీ జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పెన్షన్ పథకాన్ని మొట్టమొదట ప్రారంభించింది తెలుగుదేశం ప్రభుత్వమేనని టీడీపీ జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్ తెలిపారు. గురువారం నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ పెన్షన్ పథకానికి టీడీపీ ప్రభుత్వం అడ్డుపడుతోందని వైకాపా అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బుధవారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం నందు నిర్వహించిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో ప్రస్తావించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపా కార్యకర్తలుగా ఉన్న కాంట్రాక్టర్లకు, ఇతర ప్రైవేటు కంపెనీల వ్యవస్థాపకులకు 13 వేల కోట్ల రూపాయలను ఎన్నికల కోడ్ రాకమునుపే బదలాయించి నేడు సామాజిక పెన్షన్ అందించలేని పరిస్థితికి కారణమయ్యారన్నారు. తాము చేసిన తప్పును మభ్య పెట్టుకోవడానికి మాజీ




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక పెన్షన్ నో నిలుపుదల చేయాలని వాలంటీర్ వ్యవస్థను ఇందకు దూరంగా ఉంచాలని చెప్పినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చిత్తూరు నియోజకవర్గ టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్, టీడీపీ రాష్ట్ర దర్శి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేధం

## : కమిషనర్ అదితిసింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో సింగిల్ యూజ్ కవర్లపై నిషేధం ఉందని, వాటిని ఉపయోగిస్తే చర్యలు తప్పవని కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్స్ స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలు అందరు కలిసి 20 టీములుగా ఏర్పడి షాపులపై దాడులు నిర్వహించారు. నగర పరిధిలోని సూపర్ మర్కెట్స్, బట్టల దుకాణాలు, కిరాణా షాపులు, పూల అంగళ్ళు, స్వీట్స్, బేకరీలు, పండ్ల షాపుల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. 120 మైక్రాన్ కన్నా తక్కువ పరిమాణం ఉన్న కవర్లు, 51 మైక్రాన్ కన్నా తక్కువఉన్న ప్యాకెజీ ప్లాస్టిక్ బ్యాగ్స్, 60 జి.ఎస్.డబ్ల్యు పరిమాణం కన్నా తక్కువ ఉన్న నాన్ ఓవన్ పాలీప్రాఫిన్ బ్యాగ్స్, ఇతర ప్లాస్టిక్ ఫోర్క్స్, స్పూన్స్, కప్పులు, ప్లేట్స్, ధర్మాకోల్‌కి సంబంధించిన వస్తువులు విక్రయిస్తే వారికి జరిమానాలు విధించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సూపర్ మర్కెట్స్, స్వీట్స్ షాపులలో గడువు పూర్తయిన నిత్యవసర సరుకులు ప్యాకెట్లను విక్రిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖాధికారి యువ అన్వేష్ రెడ్డి షాపుల యజమానులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వలన కలుగు అనర్థాల, నష్టాల గురించి తెలిపి పర్యావరణ కాలుష్యం గురించి అవగాహన కల్పించారు. ఈ దాడులు 105 కేజీలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను సీజ్ చేసి రూ.40000 జరిమానాలు కట్టించారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వస్తువులు విక్రయించిన షాపులపై భారీ జరిమానాల విధిస్తూ ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు.

# సీఎం జగన్‌కు బంగారు తిలకం దిద్దిన శైలజ చరణ్ రెడ్డి



**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టుకు సిద్ధం సభకు విచ్చేసిన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆహ్వానం పలు కుతూ హారతిస్తూ బంగారం లాంటి అన్నయ్య కి బంగారు తిలకంలి దిద్ది లి2024లో మళ్లీ జగ నన్నే సీఎం అవుతాడనే సంకేతాన్నిలితెలుపుతూ మనసున్న రారాజుకు కిరీటాన్ని అందిం చమని మహిళా శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజనల్ చైర్పర్సన్, పూతలపట్టు నియోజక వర్గం అదనపు పరిశీలకురాలు శైలజ చరణ్ రెడ్డి తెలిపారు. అవ నిలో సగం అన్నిట్లో మనం అనే విధంగా జగనన్న మహిళలకు పెద్దపీట వేసి 52% రిజర్వే షన్ కల్పిస్తూ ప్రాముఖ్యతను ఇస్తు గౌరవించారని నామినేటెడ్ పదవుల్లో కాంట్రాక్టుల్లో అన్నిట్లో పట్టం కడుతూ ఒకవైపు, మరొకవైపు దిశా చట్టాన్ని తీసుకువచ్చి స్త్రీలకు రక్షణ కల్పిస్తూన్న ఏకైక ముఖ్యమంత్రి దేశం లోనే జగనన్న మాత్రమే అని జగనన్నకి ఏమిచ్చినా రుణం తీర్చు కోలేమని, అందుకే మా మహిళలందరం ఈ విధంగా ఆహ్వానించామని ఆమె తెలిపారు. మళ్లీ జగనన్న 2024 లో సీఎం అయ్యే వరకు కృషి చేస్తామని, మళ్లీ జగనన్నే సీఎం అని శైలజ చరణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి చరణ్ కుమార్ రెడ్డి ఆరోగ్యంకు సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ కోసం కష్టపడి పనిచేయమన్నారు. గెలిపించుకోనీ రావాలని సీఎం సూచించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలి

## వాలంటీర్ల వ్యవస్థకు టిడిపి వ్యతిరేకం కాదు...ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వాలంటీర్లకు అండగా నిలుస్తామన్నారు : నరసింహ యాదవ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**...వాలంటీర్ల వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని, రాజకీయ దురుద్దేశంతోనే వైసిపి నీచ రాజకీయాలకు పాల్పడుతుందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ విమర్శించారు. వికలాంగులకు, వృద్ధులకు పింఛన్ ను ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తూ గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాలంటీర్లకు వ్యవస్థకు వాలంటీర్లకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా నిలిచిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు కాని వారు వాలంటీర్లు అందరూ విధులకు దూరంగా ఉండి ప్రభుత్వం ఉద్యోగుల వద్ద అన్ని రకాల విధులు చేయించేందుకు జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చారన్నారు. రాజకీయాల్లో చేసే వాలంటీర్లకు మాత్రమే తమ వ్యతిరేకమని, అధికార పార్టీ నేతలు కనుసనల్లో పనిచేస్తున్న వారిని మాత్రమే తప్పు పట్టామన్నారు. వాలంటీర్ల వ్యవస్థలో ఉన్నత చదువులు చదివిన వారికి ప్రమోషన్ ఇస్తూ తగిన విధంగా న్యాయం చేస్తామని చంద్రబాబు చెప్పారన్న విషయాన్ని గుర్తు చేశారు. టిడిపివాలంటరీ వ్యవస్థను వ్యతిరేకమని వైసిపి నేతలు దురుద్దేశంతో అబద్ధాల ప్రచారం చేస్తున్నారని, బిజెపి టిడిపి జనసేన పార్టీలు వాలంటీర్లను తొలగించేది లేదు వాళ్ళకి అండగా నిలుస్తామని చెప్పడం జరిగిందన్నారు, పెన్షన్ కు సంబంధించి తిరుపతి నగర పరిధిలో కొన్ని వార్డులు పరిశీలించామని, అక్కడ సచివాలయం దగ్గరకి వెళ్లి వాస్తవాలు అడిగి తెలుసుకున్నామన్నారు. ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని మొదటనుంచి తాము చెబుతూ ఉన్నామన్నారు. వృద్ధులు, వికలాంగులు పూర్తిగా ఇబ్బందులు పడ్డారని, పలు ప్రాంతాలలో మరణించడం కూడా జరిగిందన్నారు. 1,26,000 మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారని, వారందరూ ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తే ఒకటి రెండు రోజుల్లో పింఛన్ పంపిణీ పూర్తి చేయుచున్నారు. పలు ప్రాంతాలలో సచివాలయాల వద్దకు అమౌంటు రాక తీవ్రసాయిలో పెంచినదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అధికారులు వెంటనే స్పందించి ఇంటి వద్దకే వెళ్లి వాళ్ళు పింఛన్లు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశ చరిత్రలో పింఛన్ వ్యవస్థను తీసుకుని వచ్చి ప్రజలకు అండగా నిలిచింది ఎన్టీరామారావుని గుర్తు చేశారు. 35 రూపాయలతో ఉమ్మడి రాష్ట్రంలో శ్రీకారం చుట్టారని, 2014లో దానిని చంద్రబాబు 200 కుంచెను 2000 చేశారన్నారు. జగన్ వైసిపి దశనివారిగా మూడు వేలకు చేశారన్నారు, టిడిపి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే వికలాంగులకు వృద్ధులకు అండగా 4000 రూపాయలు పెంచి వారందరికీ ఇస్తామన్నారు. నాలుగు రోజులైనా ఇంకా పూర్తిస్థాయిలో పింఛన్లు పంపిణీ కాలేదన్నారు. ఖజానా ఖాళీ చేసి సొంత కాంట్రాక్టర్లకు వైసీపీ పంచిపెట్టిందన్నారు. పించిన ధరలను ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీ ప్రభుత్వం మంత్రులు వెంటనే వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కావాలని టిడిపి జనసేన బిజెపి పై ఆరోపణలు చేస్తూ జగన్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని, అధికారంలోకి తెలుగుదేశం పార్టీ రావడం ఖాయమని, బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాదను, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేద వర్గాలకు అండగా నిలిచిన అన్నా క్యాంటీన్లో కూల్చి వారి కడుపు కొట్టారని, రైతులకు అండగా నిలుస్తానని క్రాప్ హాలిడే ప్రకటించి రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని దీనికి నైతిక బాధ్యత ప్రభుత్వం దేనిని, పోలవరాన్ని పూర్తి కాకుండా ప్రజలను ఇబ్బంది చేస్తున్నారని, రాష్ట్రంలో అన్ని వర్గాలను వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని, ఏ హామీల నెరవేర్చావో అని బస్సు యాత్రలో ఓట్లు కావాలని ప్రజలను అడగడం ఎంతవరకు సమంజసం చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి పై వైసిపి అగంతకుడు హత్య చేసేందుకు ప్రయత్నం చేశాడని, వైసిపి హత్య రాజకీయాలకు పాల్పడడం సంబంధిత కాదని హెచ్చరిస్తూ దాడికి పాల్పడిన వైసీపీ కార్యకర్తను వెంటనే అరెస్టు చేసి ఎవరు కారకులో పోలీసులు గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.కార్పొరేటర్ ఆర్ సిమునిక్రిష్ణ, పార్లమెంట్ కార్యాలయంకార్యదర్శి చేజర్లమనోహరాచారి అధికారప్రతినిధి ఊట్లసురే ంద్ర నాయుడు, కార్యదర్శులు చెంబకూరు రాజ య్య, ఆర్ ముని రామయ్య, బిసిసెల్ పార్లమెంట్ అ ధ్యక్షులు రుద్రకోటిసదాశివం, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు గంగులయ్య, సుబ్బు యాదవ్ పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ పరిశీలించిన టిడిపి నాయకులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...ప్రతి నెల వృద్ధులకు వికలాంగులకు అందించే పింఛన్ వైసిపి అసమర్థత వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని టిడిపి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆరోపించారు. గురువారం నగర పరిధిలోని 44 34 35 డివిజన్ల లో సచివాలయాల వద్ద పింఛన్ పంపిణీ ని నరసింహ యాదవ్, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వికలాంగులకి వృద్ధులకి వారి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలని చంద్రబాబు చెప్పిన నెరవేర్చకుండా అధికారులు పెన్షన్ దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు.జగన్ ఒంటెద్దు పోకడాల నిర్ణయాలతో వికలాంగులు వృద్ధులు మృతి చెందుతున్నారని, దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని హెచ్చరించారు. రానున్న నెలలో కూడా ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని అప్పుడు ఉర్దూలకు వికలాంగులకు ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఊట్లసురేంద్ర నాయుడు, మహేష్ యాదవ్, చేజర్ల మనోహరాచారి, రాజయ్య, శంకర్ రుద్రకోటిసదాశివం, శంకర్ యాదవ పాల్గొన్నారు

## చౌడేపల్లి లో 1,45,000/-పట్టివేత

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)**...మండలం లోని శెట్టిపేట వద్ద యస్సై ప్రతాప్ రెడ్డి తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా పెద్దూరు గ్రామానికి చెందిన అల్లాబక్షూవద్ద ఎటువంటి రసీదులు లేని నగదు 1,45,000/- అక్షరాల ఒక లక్షానలబై ఐదువేలరూపాయలు నగదు పట్టుబడింది.పట్టుబడిన నగదు జిల్లా ట్రెజరీ కార్యాళయానికి ఉన్నతాధికారుల సమక్షం లో చేర్చబడుతుందని యస్సై తెలిపారు.

## ట్రాక్టరు ఆటో ఢీ ఇద్దరికీ గాయాలు

**కోట, మేజర్ న్యూస్** ...కోట మండల పరిధిలోని రంగన్న గుంట సమీపంలో గురువారం సాయంత్రం ట్రాక్టరు ఆటో ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. చిల్లకూరు మండలం రెట్ట పల్లి గ్రామానికి చెందిన ఆటో లో వాకాడు మండలం కొత్తూరు కు కార్యానికి వచ్చి వెళుతుండగా రంగన్న గుంట సమీపంలో ఆటో ట్రాక్టర్ ను ఢీకొనడంతో చిలకమ్మ(40) అనే మహిళ మరొక వ్యక్తి గాయపడటంతో108 లో కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సుబ్రమణ్యంకు టిడిపి నేతలు చేయూత



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**...గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్న ఐటీడీపీ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం కు టిడిపి నేతలు అండగానికి చేయూతనిచ్చారు. ఈ మేరకు గురువారం చికిత్స పొందుతున్న సుబ్రహ్మణ్యంకు టిడిపి నేతలు ఊక విజయ్ కుమార్, జేబీ శ్రీనివాస్ పరామర్శించి ధైర్యాన్ని చెప్పి ఏ అవసరం వచ్చినా మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చి లక్ష రూపాయలను హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనర్ మహేష్ యాదవ్, రఘురాం అబ్దుల్లా మునికృష్ణయ్య ఉన్నారు

## జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు సి.ఆర్ రాజన్ కలిసిన కుప్పం నేతలు.



**కుప్పం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గా సి.ఆర్ రాజన్ ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా కుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. తెలుగు యువత నాయకులు,చెక్కునత్తంమణి, సుబ్బు,కృష్ణమూర్తి,కనకరాజ్,రామప్ప తదిత రు లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**సోమల,మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అ క్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం జరిగింది. స్థానికుల కథనం మేరకు పీలేరు మండలం బోయపల్లికి చెందిన నాగరాజా తన భార్యతో కలిసి పుంగనూరు వైపు నుంచి టీవీ ఎస్ ద్విచక్ర వాహనంలో వస్తుండగా మండల ంలోని దిడ్డివారిపల్లి వద్ద అదుపుతప్పి చెట్టును ఢీకొన్నాడు. ప్రమాదంలో నాగరాజా మృతిచె ంద గా.. గాయపడిన భార్యను చికిత్స కోసం తరలించారు.పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో

## ఘనంగా అంతరిక్ష (టెక్నికల్ సింపోజియం)-2 కే24



**కుప్పం, మేజర్న్యూస్:**కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము ఆధ్వర్యములో అంతరిక్ష 2కే 24 టెక్నికల్ సింపోజియం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ డా.,సునీల్ రాజ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.అయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నవీన సాంకేతిక అంశాలను అందిపుచ్చుకోవడానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. విద్యార్థులు తమ పరిశోధన లను పంచుకోవడానికి ఇటువంటి సింపోజియంలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఇటువంటి వేదికల ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చునని తెలిపారు. మారుతున్న ప్రజల అవసరాలకు అనుగుణముగా విద్యార్థులు పరిశోధనలు తోడ్పడాలన్నారు.ఈ కార్యక్రమములో జె ఎన్ టి యూ ఏ కలికిరి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ నజీరా పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ రంగములో ప్రస్తుతం అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ విభాగాలలో జరుగుచున్న పరిశోధనలను విద్యార్థులు ఎప్పటికప్పుడు అందిపుచ్చు కోవాలని సూచించారు. కెఈ సి, కంప్యూటర్ సైన్స్ విభాగములో జరుగుచున్న పరిశోధనలను అభినందించారు. క్రిష్ణగిరి పివిస్వీ ఇంజనీరింగ్ కాలేజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎం. శ్రీనివాసన్ ఈ సింపోజియంకు జ్యూరీ గా వ్యవహరించారు.ఈ సింపోజియంలో పేపర్ ప్రెసెంటేషన్, వెబ్ డిజైన్, టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రెసెంటేషన్, కోడింగ్ డీబగ్గింగ్, రెడిల్ మాస్టర్, లోగో ఐడెంటిఫికేషన్ మొదలగు పోటీలాలలో విద్యార్థులు పాల్గొన్నారు. గెలిపొందిన వారికీ ప్రశంస పత్రాలను ,నగదు బహుకరించారు.ఈ కార్యక్రమములో 120 మంది వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. సుధాకర బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా .ఎస్ .భాస్కరన్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. కే. లోకేష్, అధ్యాపకులు, వివిధ విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ పెవిలియన్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...ఎస్వీ వైద్య కళాశాల పూర్వ వైద్య విద్యార్థులు, నారాయణాద్రి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ సునంద కుమార్ రెడ్డి అందించిన సహాయంతో నిర్మించిన నారాయణాద్రి పెవిలియన్ ఆర్చ్ ను గురువారం ప్రారంభించారు. సుమారు రూపాయలు 15 లక్షలు విలువ గలిగిన నిర్మాణాన్ని ఎస్వీ వైద్య కళాశాలకు వితరణ చేశారు. ఈ ఆర్చ్ నిర్మాణం డాక్టర్ తులసీరామ్, జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్, ఎస్ వి వైద్య కళాశాల , డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ పెవిలియన్, భాను (ఏపీ ఎస్ఎంఐడిఎస్సి) వారి కృషితో నిర్మించబడిన ఒక అద్భుతమైన ప్రాజెక్ట్ అని ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ తెలిపారు. యూజీ, పీజీ వైద్య విద్యార్థులు, పారామెడికల్ ఆఫీస్ సిబ్బంది అందరికీ వివిధ ఆట పోటీలు, ఎస్ వి వైద్య కళాశాల క్రీడా మైదానంలో వివిధ ఆట పోటీలు నిర్వహించడానికి అనుకూలంగా ఉందన్నారు.ఆహ్లాదించడానికి టీమ్స్ ని ఎంకరేజ్ చేయడానికి పెవిలియన్ ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, అదనపు సూపర్డెంట్ డాక్టర్ సుబ్బారావు, ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సత్యనారాయణ మూర్తి వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ ఫాహీమ్, డాక్టర్ మదన్, మదర్ హాస్పిటల్, డాక్టర్ శ్రీధర్ శ్రీహాస్పిటల్, డాక్టర్ చరణ్ సింగ్ మాజీ ప్రిన్సిపాల్ పద్మావతి మహిళా వైద్య కళాశాల, ఫిజికల్ డైరెక్టర్ శరవణ, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్వో, వీర కిరణ్ పాల్గొన్నారు.

## క్రైస్తవులపై అనుచిత వాక్యలకు నిరసన



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ గురువారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద క్రైస్తవ సంఘ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మీడియాకు వెల్లడిస్తూ పాస్టర్లకు గౌరవ వేతనం ఎందుకు ఇస్తున్నారు. గ్రామాలలో ఉన్న రిజిస్టర్ కానీ చర్చిలను రద్దు చేయాలంటూ చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యల పైన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల నేపథ్యంలో నారా చంద్రబాబు నాయుడు భారత దేశంలో ఎన్ని కులాలు మతాలు ఉన్నప్పటికీ కేవలం క్రైస్తవులను టార్గెట్ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటా అని సూటిగా ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ను ఓడిస్తామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కె. జాషువా, చిత్తూర్ డిస్టిక్ క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ , కె. ధనరాజ్, చిత్తూర్ డిస్టిక్ క్రిస్టియన్ మైనార్టీ వైస్ చైర్మన్, ఈ. రమేష్ ప్రసాద్, చిత్తూర్ డిస్టిక్ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్, దేవిడ్, జాన్సన్, నవీన్ కుమార్, చంద్రశేఖర్, విజయ్ కుమార్, రాజరత్నం, కిషోర్ కుమార్, పాస్టర్లు పెద్ద సంఖ్యతో 200 మంది పైన పాల్గొన్నారు.

## కొమ్మనేటూరులో పాఠశాల వార్షికోత్సవం

గూడూరు, మేజర్ న్యూస్: మండలం కొమ్మనేటూరులోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కాంచనను ఉపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు సత్కరించారు. విద్యార్థులు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసారెడ్డి, జగత్ కుమారి, ఎస్ఎంసి చైర్మన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## 500 మంది కార్యకర్తలతో "మేమంతా సిద్ధం" మహాసభకు



**ఓజిలి మేజర్ న్యూస్:** సూళ్ళూరుపేట నియోజక వర్గ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో జరిగే "మేమంతా సిద్ధం" బహిరంగ సభకు ఓజిలి మండలం మానమాల గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు ఉచ్చూరు హరినాథ్ రెడ్డి సారధ్యంలో 500 మంది కార్య కర్తలు సిద్ధం మహాసభ తండో పతండాలుగా వివిధ వాహనా ల్లోబయలుదేరారు. పేదలకు పెత్తందారులకు మధ్య జరిగే సమరంలో తామంతా జగన్ మోహన్ రెడ్డికి పక్షాన అండగా నిలబడతామన్నారు.2024 ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నియోజకవర్గంలో సంజీవయ్యను ఎమ్మెల్యేగా రాష్ట్రంలో జగన్మో హన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటామన్నారు.

## వైసిపి నుండి టీడీపీలో చేరిక



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు రూరల్ మండలంలోని పగడాలపల్లి గ్రామం నుండి నంబూరు శ్రీహరి నాయుడు ఆధ్వర్యంలో వైసీపీ కి చెందిన 30 కుటుంబాలు టీడీపి లో చేరారు. స్థానిక నాయకులు ఆధ్వర్యంలో కలిచేటి కృష్ణా రెడ్డి,వార్డు మెంబర్ వెంకట రత్నమ్మ,బొడుగు శ్రీనివాసులు, మద్దాలి వెంకటేశ్వర్లు , తదితరులను మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రభివృద్ధి టీడీపి తోనే సాధ్యమని పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,నంబూరు వెంకటేశ్వర్లు నాయుడు,పుట్టి వెంకటేశ్వర్లు నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, బొమ్మిరెడ్డి పెంచల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాల్లో మొక్కలు లేకపోవడమే వేడిమికి కారణం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన నేషనల్ గ్రీన్ కోర్ సమావేశంలో భాగంగా పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర, పలమనేరు మండల విద్యాశాఖ అధికారి పి. లీలారాణి, ఎన్జీసి కోఆర్డినేటర్లు బాలచైతన్య, ప్రతాప్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో తన 11176 వ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ... కాలుష్యం తగ్గించి మొక్కలను పెంచడమే భవిష్యత్ తరాలకు మంచిదని వక్తలు అన్నారు. పట్టణాలలో ఉష్ణోగ్రతల పెరగడానికి కారణం మొక్కలు లేకపోవడమే కాబట్టి పట్టణాలలో మొక్కలు పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయండి

### - బిజెపి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశంలో అభ్యర్థులు పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో వైసిపి కుట్రలు తిప్పి కొట్టి బిజెపి జనసేన టిడిపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని జనసేన, బిజెపి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు పిలుపునిచ్చారు. తిరుపతి బీజేపీ లోకసభ, అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణ కమిటీల సమావేశం గురువారం ఓ ప్రైవేట్ హోటల్లో జరిగింది. ఈ సమావేశంలో జనసేన తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు. వైసిపి కుట్రలను ఎన్డీఏ కూటమి పార్టీలు ఐక్యంగా అడ్డుకోవాలని కోరారు. పొత్తుల్లో భాగంగా కూటమి ఎమ్మెల్యే శ్రీనివాసులును గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. అలాగే బిజెపి కమలం గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప బిజెపి, జనసేన ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను నాయకులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్, ఎంపి అభ్యర్థి వరప్రసాద్, జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, శాంతా రెడ్డి, దయాకర్ రెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్, జయచంద్ర రెడ్డి బిజెపి ముఖ్య నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ విశిష్టతను కాపాడుదాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని చదివి దేశాన్ని కాపాడుకోవడంలో రాజ్యాంగ విశిష్టతను కాపాడిన వారు అవుతావని ప్రొఫెసర్ మురళీధర్ తెలిపారు. అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ వి యూనివర్సిటీ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో భారత రాజ్యాంగ విశిష్టత అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రొఫెసర్ మురళీధర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా యూనివర్సిటీ అధ్యక్షులు నరేంద్ర అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రాజ్యాంగ పీఠిక చదివి సదస్సును ప్రారంభించారు. ప్రొఫెసర్ మురళీధర్, ఎస్పై రామాంజనేయులు మాట్లాడుతూ రాజ్యాంగం కోసం మన పూర్వం నాయకులు ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని వాటి హక్కులను మనకు అందజేశారన్నారు. రాజ్యాంగం ముందు మాటగా పీఠకలో రాజ్యాంగ మౌలిక సూత్రాలు పొందుపరిచ్చారని, అవే రాజ్యాంగ గొప్ప విశిష్టత అని తెలిపారు. నేటి తరం విద్యార్థి యువత కచ్చితంగా రాజ్యాంగం చదివి దేశాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఆల్ ఇండియా రేడియో కోర్డినేటర్ ఆకుల మల్లేశ్వర్రావు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అలజడి లాంటిదిఅని, ఆ అలజడి బడుగుబలహీన వర్గాల అభ్యునత కొరకు జీవితాన్ని త్యాగం చేసి రాజ్యాంగం రూపొందించడంలో కఠోర శ్రమ దాగి ఉందన్నారు. అలాంటి రాజ్యాంగం ను కాపాడుకోవడమే నేటి తరం విద్యార్థుల తక్షణ కర్తవ్యంఅని, అదే మనం అంబేద్కర్ కి అర్పించి నిజమైన నివాళులన్నారు. జెవివి జిల్లా కార్యదర్శి రెడ్డప్ప మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగం విలువలు రోజురోజుకీ కనుమరుగయ్యే పరిస్థితులు సవాళ్లు ఎదుర్కొంటున్నామని, అలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగం గొప్ప ను మౌలిక స్వభావాన్ని కాపాడుకుంటేనే దేశంలో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. లేనిపక్షంలో అసమానతలు, నిరుద్యోగం, ఆకలి కేకలుతో దేశం ఇప్పటికే అల్లాడుతుందని, యువత రాజ్యాంగం లోని ప్రజాస్వామ్యం, లౌకిక, గణతంత్ర, సామ్యవాద, సర్వభౌమత్వం ను ను పరిరక్షణ కొరకు ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి మాధవ్ కృష్ణ, జిల్లా కార్యదర్శి రవి, అధ్యక్షులు అక్బర్, యూనివర్సిటీ కార్యదర్శి వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, తేజ, గర్ల్స్ కన్వీనర్ హరిత, యూనివర్సిటీ నాయకులు భార్గవ్, సుస్మిత, సాయి, శివ పాల్గొన్నారు.



## వలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేఖం కాదు

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాజకీయాలు చేసే వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకం, వాలంటీర్లకు రాబోయే ఎన్డీఏ ప్రభుత్వం న్యాయం చేస్తుంది. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. వాలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా వైఎస్సార్సీపీ రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లను కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు.గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నారు. గ్రామంలో సగటున 45 మంది పింఛన్ హోల్డర్లు ఉన్నారు. రోజుకు 20 పింఛన్లు ఇస్తే ఇంటింటికీ వెళ్లి రెండు రోజుల్లో మొత్తం పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తవుతుంది. పేదలు, వృద్ధులు, వికలాంగుల, వితంతువులు పింఛన్లతో జగన్ రెడ్డి కొత్త డ్రామా ఆడుతున్నారు. ఎన్టీ రామారావు రూ.30తో ఈ పింఛన్ పథకాన్ని ప్రారంభించారు. 2014లో చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత రూ.200 పింఛన్ ను రూ.2వేలకు పెంచారు. ఏడాదికి రూ.250 పెంపుతో జగన్ రెడ్డి ఐదేళ్లలో కేవలం రూ.వెయ్యి పెంచారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4వేలు . పింఛన్ ఇస్తామన్నారు.2000 పింఛన్ ఇస్తూ అన్న క్యాంటీన్లు ప్రారంభించి రాష్ట్రంలోని నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టిన పార్టీ తెలుగుదేశం. అధికారంలోకి వచ్చిన తరువాత ఇంటింటికీ తిరిగి రూ.4 వేల పింఛన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ రోజుకి నాలుగో రోజులు అయ్యింది. ప్రభుత్వం దగ్గర నిధులు లేవు. పింఛన్లు ఇవ్వడం లేదు, ఉద్యోగులకు జీతాలు లేవు. వివేకా హత్య, కోడి కత్తి డ్రామాలు ఆడి సానుభూతితో అధికారంలోకి జగన్ రెడ్డి వచ్చారు. ఇప్పుడు వృద్ధులను చంపి టీడీపీని బ్లేమ్ చేస్తున్నారు. ప్రతిపక్షాలను దూషించేందుకే వైఎస్సార్సీపీ పింఛన్ల పంపిణీని నిలిపివేసింది. ఏపీలో రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పోలవరం ప్రాజెక్టును టీడీపీ 72 శాతం పూర్తి చేసింది. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2020 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మూడు పంటలకు నీరు అందించేదం అన్నారు.



# నిబంధనలు మేరా పెన్షన్‌ల పంపిణీ చేయాలి

**గూడూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం పింఛన్లు పంపిణీకి సూచించిన నడవలేక బెడ్ పై ఉన్న ప్రతి ఒక్క పెన్షన్ దారులకు సచివాలయం సిబ్బంది నేరుగా వారి ఇంటికి వెళ్లి పెన్షన్ ఇవ్వాలని తెలుగుదేశం నాయకులు కోరారు. అయితే ప్రభుత్వ ఆదేశాలను క్షేత్రస్థాయిలోని సచివాలయం సిబ్బంది సక్రమంగా అమలు చేయడం లేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణ పరిధిలోని పలు వార్డు సచివాలయాలను టిడిపి నాయకులు సందర్శించి అక్కడ పెన్షన్ దారులకు పింఛన్ పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇజ్రాయిల్ కుమార్, రహీం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



### ఆటో, టిప్పర్ డ్రైవర్లతో

# ముఖ్యమంత్రి వైయస్.జగన్ ముఖాముఖి.

తొట్టంబేడు మేజర్ న్యూస్: వైయస్ జగన్మోహన్ రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆటోలు నడుపుకొంటూ, ట్యాక్సీలు,టిప్పర్లు నడుపుకొంటూ తమ జీవనం కొనసాగిస్తున్న పరిస్థితిలో ఉన్న అన్నదమ్ము లందరికీ కూడా ఈ రోజు ఈ కార్యక్రమానికి స్వాగ తం. మనమంతా కూడా ఈరోజు ఇక్కడ ఏకమై ఒకవైపున మన సమస్యలను వినేందుకు, మన తరపున మనకు ఎటువంటి సమస్యలున్నాయని చెప్పి మా తరపున చట్టసభలో ఉండాలి, అలా ఉంటే మా సమస్యలు కూడా గవర్నమెంట్ దృష్టికి తీసుకుని పోతాం, తద్వారా గవర్నమెంట్ దగ్గర నుంచి సానుకూల స్పందన మాకు వస్తుంది అని మీరు అడిగిన రిక్వెస్ట్‌కు మొట్ట మొదటి ప్రభుత్వం అనుకుంటా.. అది మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని చెబుతున్నాను.

**మీలో నుంచి ఒకరిని చట్టసభలకు..** మీలో నుంచి కూడా ఒకరిని ఏకంగా చట్టసభలో కూర్చోబెట్టేందుకు శింగనమల నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కూడా నిలబెడుతున్నాం. నాకు ఈ ప్రస్తావన వచ్చినప్పుడు శింగనమల నియోజకవర్గం నుంచి ఈ మాదిరిగా ఒక టిప్పర్ డ్రైవర్ ను మనం అసెంబ్లీకి నిలబెట్టే కార్యక్రమం చేస్తే బాగుంటుందని, ఒక అభ్యర్థి ఉన్నాడు అని నా దగ్గరకు ప్రస్తావన వచ్చినప్పుడు నిజంగా నేను అనుకున్నాను.. ఆ అభ్యర్థి ఎవరు? ఆ అభ్యర్థికిసంబంధించిన చదువులేమిటి? అని అడిగాను. చదువు విషయానికి వచ్చే సరికే మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన ఆ వీరాంజనేయులు అనే వ్యక్తి, ఆ మనిషి.. మన పార్టీకి కార్యకర్తగా చాలా సంవత్సరాలుగా ఉన్నాడు. కార్యకర్తగా ఉంటూనే తాను ఎంఏ చదివి, ఎంఏతోనే చదువు సరిపెట్టకుండా ఏకంగా ఎంఏ ఎకనామిక్స్, ఆ తర్వాత బీఈడీ కూడా పూర్తి చేసిన పరిస్థితిలో ఆ అభ్యర్థి ఉన్నాడు. అంత గొప్ప చదువులు చదివి కూడా టిప్పర్ డ్రైవర్ గా తన కాళ్ల మీద తాను నిలబడ్డారు. కారణం ఏంటంటే తాను ఉద్యోగం రావడం లేదని చెప్పి తాను బాధపడలేదు. చంద్రబాబు హయాంలో తనకు ఉద్యోగం దొరక్కపోయినా కూడా తాను బాధపడలేదు. తాను టిప్పర్ డ్రైవర్ గా అయినా సరే తన కుటుంబాన్ని పోషించుకునేందుకు ఎటువంటి ఇబ్బంది కూడా పడకుండా తన కుటుంబాన్ని పోషించడం మొదలు పెట్టాడు.అటువంటి వ్యక్తిని ఎవరైనా కూడా భుజం తట్టి శభాష్ అని చెప్పి అనాల్సింది. అటువంటి వీరాంజనేయులును, చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఎంఏ చదివి, బీఈడీ చదివి టిప్పర్ డ్రైవర్ గా తన జీవితం కొనసాగుతున్న ఆ వీరాంజనేయులును, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏకంగా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఈరోజు మీ అందరి ప్రతినిధిగా నిలబెడుతున్నాం. మీ అందరి ప్రతినిధిగా, మీ అందరికీ తోడుగా ఉంటూ మీ సమస్యలను కూడా చట్టసభల్లో లేవనెత్తడానికి మీ తరఫున మీ సోదరుడిగా చట్టసభలో ఉండేందుకు నిలబెడుతున్నాను.



ఇలాంటి ఈ వ్యక్తిని ప్రతి సామాజిక వర్గం నుంచి, ప్రతి వృత్తి నుంచి వీలైతే చట్టసభలోకి తీసుకుని రాగలిగితేనే వాళ్ల సమస్యలు రెప్రజెంట్ కాబడతాయి అన్న సంగతి తెలిసి ఉన్నా కూడా 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసినా కూడా, 3 సార్లు ముఖ్యమంత్రి అయినా కూడా ఇలా ఈ టిప్పర్ డ్రైవర్ వృత్తి చేసుకుంటున్న వర్గానికి సంబంధించిన వ్యక్తి చట్టసభలో కూర్చుంటే డ్రైవర్లకు సంబంధించిన సమస్యలు అన్నీ ఓ కొలిక్కి తీసుకురాగలిగే అవకాశం ఉంటుంది. వాళ్లు పడుతున్న ఇబ్బందులు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే కార్యక్రమం ఎఫెక్టివ్ గా చేయగలుగుతారు అని తెలిసి ఉండి కూడా అవహేళన చేస్తూ ఇదే పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు ఏమన్నారు.

**టిప్పర్ డ్రైవరని బాబు అవహేళన**

జగన్ ఒక టిప్పర్ డ్రైవర్ కు సీటు ఇచ్చాడు అని చంద్రబాబు అవహేళన చేస్తూ ఇలా ఇలా చూపించాడు. అంతటితో కూడా ఆగిపోకుండా టిప్పర్ డ్రైవర్ అనే సరికే కాదు.. వేలి ముద్రగాడు అని కూడా అనేశారు,

**నేను అడుగుతున్నా ఇదే చంద్రబాబును.**

నేను చంద్రబాబునాయుడుని అవునయ్యా జగన్ టిప్పర్ డ్రైవర్ కే సీటు ఇచ్చాడు. నువ్వు అవహేళన చేసేందుకు ఏం తప్పు చేశాడయ్యా? జగన్ అని అడుగుతున్నాను. నిజంగా నువ్వు చేయలేని పని, నువ్వు కోట్లు కోట్లు డబ్బులున్న పెత్తందార్లకు టికెట్లు ఇచ్చావు. నేను ఒక సామాన్యుడికి, ఒక పేదవాడికి పార్టీ తరపున నిలబెట్టించి టికెట్ ఇచ్చి గెలిపించే కార్యక్రమం నేను చేస్తున్నాను. నిజంగా నీకు, నాకు ఉన్న తేడా ఇదీ చంద్రబాబూ అని ఒక వైపున చెబుతూ, మరో వైపున నిజంగా ఈరోజు గర్వపడుతున్నాను. ఎందుకు తెలుసా? సొంత ఆటోలు కొనుక్కుని, ఈరోజు ట్యాక్సీలు కొనుక్కుని నడిపేవారు ఎంత మందో తెలుసా? అక్షరాలా 3,93,655 మంది. తమ జీవితం మీద తామే కంట్రోల్ తీసుకుంటూ తమ జీవితం వేరే వాళ్ల మీద ఆధారపడకుండా.. చదువుకున్న వాళ్లే వీరంతా కూడా. కాస్తో కూస్తో పెట్టుబడి పెట్టేవాళ్లే వీళ్లంతా. వీళ్లంతా కూడా ముందుకు వచ్చి ఎవడో ఉద్యోగం ఇవ్వలేదనో, ఎవడో తోడుగా ఉండటం లేదనో భయపడకుండా తామంతట తామే సొంత ఆటో కొనుక్కుని, సొంత ట్యాక్సీ కొనుక్కుని తమ కుటుంబాలను పోషిస్తున్న వారు అక్షరాలా 3,93,655 మంది.

మొట్ట మొదటి ప్రభుత్వం.. వాళ్లు ఉన్నారు అని గమనించి, వాళ్లకు తోడుగా, అండగా ఉంటూ వాళ్లను ప్రోత్సహించాం. ఎందుకంటే ప్రతి సంవత్సరం కూడా ఫిట్ నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలంటే బండికి ఇన్సూరెన్స్ ఉండాలి, చిన్న చిన్న రిపేర్లు చేయించాలి. ఈ రెండూ చేపిస్తే తప్ప ఫిట్ నెస్ సర్టిఫికెట్ రాదు. ఫిట్ నెస్ సర్టిఫికెట్ రావాలి అంటే కనీసం అంటే రూ.10 వేలు ఇన్సూరెన్స్ కోసమని, రిపేర్ల కోసం అయినా గానీ ఖర్చు పెట్టి.. ఆ రూ.10 వేలు ముందే జమ చేసి, ఖర్చు పెట్టి అన్నీ చేస్తే తప్ప ఫిట్ నెస్ సర్టిఫికెట్ వచ్చే కార్యక్రమం జరగదు. డ్రైవర్లకు ఇంకా మరొక్క సారి చెబుతున్నాను.



వాహన మిత్ర అనే స్కీము తీసుకొచ్చి సొంత ట్యాక్సీ గానీ, సొంత ఆటో గానీ కొనుక్కుని తన జీవనం సాగిస్తున్న సొంతంగా చేసుకుంటున్న ఇటువంటి వాళ్లకు ఏకంగా ఈ 58 నెలల కాలంలో రూ.1.296 కోట్లు వాళ్ల చేతుల్లో పెట్టాం. ఈ ఒక్క పథకం ద్వారా ఈరోజు మీ అందరికీ మరొక్క మాట చెబుతున్నాను. మరలా మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈసారి సొంతంగా టిప్పర్లు కొనుక్కుని, సొంతంగా లారీలు కొనుక్కుని వాళ్ల జీవనం వాళ్లు నడిపించుకుంటున్న వాళ్లను కూడా ఈ జాబితాలోకి తీసుకుని వస్తాం అని ఈ సందర్భంగా చెబుతున్నాను. వీళ్లందరికీ కూడా ఈ కార్యక్రమం ఎందుకు చేస్తున్నామో తెలుసా? కారణం స్వయం ఉపాధి రంగంలో వీళ్లంతట వీళ్లు స్వయం ఉపాధి పొందుతూ అడుగులు ముందుకు వేస్తున్నారు. ఎవరి మీదో ఆధారపడకుండా తమ కాళ్ల మీద తాము నిలబడుతూ తమ కుటుంబాన్ని తాము పోషించేందుకు అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇక ఎలాగూ మామూలుగా ఉన్న డ్రైవర్లకు, మిగిలిన వాళ్లందరికీ కూడా మన నవరత్నాల్లోని అన్ని పథకాలూ ఎలాగూ వాళ్లందరికీ కూడా అందుతున్నాయి. అమ్మ ఒడి దగ్గర నుంచి మొదలు పెడితే, వారింట్లో అవ్వాతాతలకు పెన్షన్ దగ్గర నుంచి మొదలు పెడితే వాళ్లింట్లో ఉన్న పెద్దవాళ్లకు చేయూత దగ్గర నుంచి మొదలు పెడితే అన్నీ కూడా ఎలాగూ అందుతున్నాయి. ఈ రోజు మీ అందరితో ఈ వేదికపై నుంచి మీరు చెప్పాల్సింది ఏదైనా ఉంది అంటే మీ దగ్గర నుంచి కూడా ఏదైనా విందాం అని అనుకుంటున్నాను. మైకు మీకు ఇస్తాను. మీ తరపు నుంచి మీరు ఏదైనా చెప్పాలనుకుంటే కూడా వినేందుకు సిద్ధంగా మీ బిడ్డ, మీ అన్న మీ తమ్ముడు, మీకెప్పుడూ అందుబాటులో ఉంటాడు అని ఈ సందర్భంగా తెలియజేస్తూ మీలో ఎవరైనా మాట్లాడాలి అనుకుంటే మైకు నేరుగా మీకే ఇస్తాం. ఈ జిల్లాలో ఈ మాదిరిగా వాహన మిత్ర పొందుతున్న వాళ్లు ఎంత మందో తెలుసా? ఈ జిల్లాలో ఏకంగా 18,000 కుటుంబాలు వాహన మిత్ర పొందుతున్నారు. మీకు అందరికీ వైఎస్ఆర్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు,

## వైయస్ఆర్ సీపీ స్టార్ క్యాంపెయినర్ ఆఫ్ ది డే ది లేడీ ఆటో డ్రైవర్ జ్యోతిని కలవండి

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి ఆటో డ్రైవర్లు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ఆటో డ్రైవర్ జ్యోతి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో గత ఏడేళ్లుగా ఆటో డ్రైవర్‌గా ఆటో నడుపుతున్నాను. జగనన్న ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా నా ఇద్దరు పిల్లలను చదివిస్తున్నాను. ఒకరు నర్సింగ్, మరొకరు ఇంజినీరింగ్ చదువుతున్నారు. జగనన్న లేకపోయి ఉంటే మేం చాలా ఇబ్బందిపడేవాళ్లం,జగనన్నకు మద్దతు పలికి మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని జ్యోతి ఆకాంక్షించారు. అయితే సీఎంను తాను ఒక కోరిక కోరారు. తన నడుపుతున్న ఆటోకి అద్దె కట్టలేకపోతున్నా అని తనను ఆటో యజమానిని చేయాలని సీఎం జగన్‌ను కోరారు. ఆమె మాట్లాడుతూ.. "నేను అద్దె ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాను. వచ్చే ఆదాయం అద్దెలు చెల్లించి కుటుంబాన్ని పోషించడానికి సరిపోవటంలేదు. నాకొక సొంత ఆటో ఇవ్వు అన్న,ఆమె విజ్ఞప్తికి స్పందించిన సీఎం జగన్, పేదలు లారీ లేదా ఆటో కొనుగోలు చేయడానికి బ్యాంకులతో అనుసంధానమై, తక్కువ వడ్డీ రేట్లకు 25 పైసలు రుణాలు మంజూరు చేసే విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చే ప్రణాళిక చేస్తామని మహిళా ఆటో డ్రైవర్‌కు హామీ ఇచ్చారు.

## వేడుకగా మహాకుంభాభిషేక మహోత్సవం

### అమ్మవారి ప్రథమ దర్శనంతో పులకించిన భక్తజనం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ..ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వెలసిన తిరుపతి గ్రామదేవత శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ ఆధునాతన నిర్మాణంతో పునః ప్రారంభం నేపథ్యంలో గురువారం మహా కుంభాభిషేకం మహోత్సవం అత్యంత వేడుకగా చేపట్టారు. అత్యంత ప్రాచీన మైన శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయం మరింత సుందరంగా రాతి శిల్ప కట్టడాలతో నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడంతో ఆలయంలో ప్రముఖ వేద పండితులు, ఆర్చక బృందంచే నాలుగు రోజుల పాటు వివిధ హోమాలు, పూజా కార్యక్రమ క్రతువులు పూర్తి చేశారు. అమ్మవారి మూలవిరాట్ విగ్రహానికి జలాధివాసము, పంచగవ్య అధివాసము, బింబ శుద్ధి, ధాన్యాధివాసము, పుష్పాది వాసము, శయ్యాధివాసం వంటి కార్యక్రమాలను మూడు రోజుల పాటు శాస్త్రోకంగా చేపట్టారు. చివరి రోజైన గురువారం ఉదయం గర్తన్యాస, శిలన్యాస, రత్నన్యాస, ధాతున్యాసాలు చేపట్టారు..అనంతరం 8.20 నుంచి 9.10 గంటల మధ్య శ్రీతాళ్లపాక గంగమ్మ యంత్రం, విగ్రహ, శిఖరకలశ ప్రతిష్టాపన చేపట్టి హోమ, పూజాల కార్యక్రమాలను మహాపూర్ణాహుతితో పరిపూర్తి చేశారు. అనంతరం అభిజిత్ లగ్నంలో ఉదయం 11.44 గంటలకు అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవాన్ని వేద పండితులు, ఆర్చకులు అత్యంత వేడుకగానిర్వహించారు. అనంతరం అమ్మవారిని సర్వాంగ సుందరాలంకరణలో కొలువు తీర్చిశ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మకు నక్షత్ర హారతి సమర్పించి భక్తులకు అమ్మవారి ప్రథమదర్శనం కల్పించారు. అత్యంత సుందరంగా ఆధునాతన రీతిలో నిర్మితమైనఆలయంలో కొలువైన శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మను మహాకుంభాభిషేకం అనంతరంప్రథమ దర్శనం చేసుకొని భక్తులకు పులకించారు. మహాకుంభాభిషేకం సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాబు యాదవ్, కార్పొరేటర్లు ప్రవళిక రెడ్డి, రత్నకుమారి, అంకాలమ్మ గుడి చైర్మన్ లక్ష్మయ్య, కళ్యాణ వెంకటేశ్వర స్వామి ప్రసాద్ రాజు, వేశాలమ్మ ఆలయం చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక ఆలయాల ఈవో కె. మమత, పాలక మండలి సభ్యులు సూర్యప్రకాష్,రేవతి, శారదమ్మ, లతమ్మ, కాక్షాయిని దేవి పాల్గొన్నారు.

## టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ సందడి చేసిన ఫ్యామిలీ స్టార్తో ఉగాది ఉమ్మడి కుటుంబం!

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్** : వైవిధ్యమైన కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ ఛానల్ జీ తెలుగు. ప్రతిరోజూ ఆసక్తికరమైన సీరియల్స్, వారాంతాల్లో సరికొత్త సినిమాలతో పాటు పండుగలకు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం పంచుతున్న జీ తెలుగు ఈ ఉగాదికి మరో అదిరిపోయే కార్యక్రమంతో వచ్చేస్తోంది. టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్యఅతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామిలీ స్టార్తో ఉగాది ఉమ్మడి కుటుంబం, ఏప్రిల్ 07 ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో! నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు.. సరదాలతో సంబరంగా సాగే ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ నటించి తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ను ప్రదర్శించారు. జీ తెలుగు నటీనటులు, ప్రముఖ సినీతారలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో రాశి, కస్తూరి, సితార, నాగినీడు, ఇషా చావ్లా, దీప్తి మన్నె, అనిల్ వంటల పోటీలో పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమంలో ప్రముఖ కమెడియన్ అలీ సంభాషణలు నవ్వులు పంచుతాయి. రెట్రో స్పెషల్ స్కిట్స్ లో ఎన్టీఆర్–సావిత్రిగా రాఖీ– ఐశ్వర్య, కృష్ణ–జయప్రదగా యశ్వంత్–సుస్మిత, కృష్ణంరాజు–జయసుధగా రఘు– గౌతమి, ఏఎన్నార్–శ్రీదేవిగా మనోజ్– సౌందర్య ప్రత్యేక ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. వేలుస్వామిగా బిత్తిరి సత్తి తనదైన శైలిలో పంచాంగం చెప్పి కడుపుబ్బా నవ్వించారు. ఆషికా పదుకొణె, తేజస్విని జుగల్బందీ డాన్స్ కాంపిటీషన్ అందరినీ ఆకట్టుకుంటుంది. తదనంతరం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రేక్షకులని అలరిస్తున్న సూపర్ జోడి ఈవారం మృణాల్ ఠాకూర్ రాకతో జోడీలు మరింత జోష్ పెంచారు. ఆటలు, పాటలు, అల్లరి, అద్భుత ప్రదర్శనలు, సరదా సంబరాలతో సాగిన ఈ ఉగాది ప్రత్యేక కార్యక్రమాలని తప్పక చూస్తారని ఆశిద్దాం.

# టిడిఆర్ స్కాంపై అభినయ్ బహిరంగ చర్చకు రావాలి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...టి డి ఆర్ స్కాం పై వైసీపీ నేత అభినయ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని రాష్ట్ర జనసేన అధికార ప్రతినిధి కీర్తన సవాల్ విసిరారు. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు.

## రాష్ట్ర జనసేన అధికార ప్రతినిధి కీర్తన

రాష్ట్రంలో అభివృద్ధి మంత్రం జగన్ జపిస్తే తిరుపతిలో అభినయ్ రెడ్డి జపిస్తున్నారునీ,డిప్యూటీ మేయర్ గా ఉన్న అభినయ్ రెడ్డి మేయర్ ను డమ్మీ చేసి అంతా తానై చక్రం తిప్పుతున్నారని ఆరోపించారు. మాస్టర్ బ్లాస్టర్ రోడ్లు పేరిట 2వేల కోట్ల స్కాం కు అభినయ్ రెడ్డి పాల్పడ్డారనీ, 17 మాస్టర్ ప్లాన్ రోడ్లు వల్ల 1121మంది భూమి కోల్పోయారన్నారు.వీరిలో 868మందికి మాత్రమే టిడిఆర్ బాండ్లు పొందేందుకు అర్హులుగా తేల్చారనీ మిగిలిన 373 మందికి మాత్రమే టిడిఆర్ బాండ్లు ఇచ్చారన్నారు.ఇంకా 495మందికి ఇంకా టిడిఆర్ బాండ్లు ఇవ్వలేదునీ,ఇచ్చిన 373 మందికి నాలుగు వేల కోట్లు ఇచ్చారనీ,నాలుగు వేల కోట్లలో రెండు వేల కోట్లు స్కాం కు అభినయ్ రెడ్డి పాల్పడ్డారనీ ఆరోపించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధి చేకూరేలా రోడ్లు వేశారనీ, తమ అవినీతికి రిజిస్ట్రేషన్ శాఖ ను అభినయ్ రెడ్డి వాడుకున్నారన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు వెళ్ళే ప్రాంతాల్ని కమర్షియల్ ఏరియా గా చూపి స్కాం కు పాల్పడ్డారనీ భూములు కోల్పోయిన వారికి రిజిస్ట్రేషన్ వాల్యూ కన్నా తక్కువ మొత్తం ఇచ్చి కోట్లలో దోపిడీ చేశారన్నరు. ప్రజలు రోడ్ల వెనుక స్కాం కు సంభందించిన సాక్ష్యాలు ఇచ్చారని స్కాం పై అభినయ్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలన్నారు. బినామీలతో అభినయ్ రెడ్డి స్కాం కు పాల్పడ్డారన్నారు. అభివృద్ధి పేరిట అవినీతికి పాల్పడుతున్న అభినయ్ రెడ్డి తీరును ప్రజలు గమనించి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.త్వరలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావడం ఖాయమని ప్రభుత్వం వస్తానే టిడిఆర్ బాండ్ల స్కాం పై విచారణ చేసి శిక్ష పడేలా చేస్తామన్నరు. ప్రజలు రానున్న ఎన్నికల్లో అభినయ్ రెడ్డి ని ఓడించి జనసేన అభ్యర్థిని గెలిపించాలని ఆమె కోరారు.

# మధురెడ్డిని తెదేపాలోకి ఆహ్వానించినపాశిం సునీల్ కుమార్.

## అక్రమ మైనింగ్,గుర్తింపు,అభివృద్ధి లేకనే వైకాపాను వీడుతున్నా:మధురెడ్డి.



**చిట్టమూరు మేజర్ న్యూస్**...చిట్టమూరు మండలం గుణపాటి పాలెంకు చెందిన వైకాపా సీనియర్ నాయకులు దువ్వూరు మధుసూదన్ రెడ్డిని తెదేపా గూడూరు అభ్యర్థి,మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలుగుదేశంలోకి సాదరంగా ఆహ్వానించారు.ఆ మేరకు గురువారం గుణపాటిపాలెంలోని మధురెడ్డినివాసానికి చేరుకుని,సమావేశాన్ని నిర్వహించి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.వైకాపాను తమసెగ్మెంట్లో గెలిపించు కునేందుకు శక్తివంచన లేకుండా పని చేశామని, మెజార్టీకి కృషి చేశామని ఈ సందర్భంగా మధురెడ్డి తెలిపారు.అయితే ఐదేళ్ల వైకాపా పాలనలో తమ ప్రాంతంలో జరిగిన అక్రమ మైనింగ్,పార్టీలో సముచిత స్థానం కల్పించకపోవడం, అభివృద్ధి లేకపోవడమే వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.వివాద రహితుడు,సౌమ్యుడు, జనం మెచ్చిన నాయకుడు మధురెడ్డికి తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం ఉంటుందని,సునీల్ కుమార్ ఆదేశాలతో పార్టీ బలోపేతానికి మధురెడ్డి ఆధ్వర్యంలో కలిసి పని చేస్తామని పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఈ సందర్భంగా తెలిపారు. బలమైన నాయకుడు మధురెడ్డి చేరికతో తెలుగుదేశం పార్టీ మెజారిటీ మరింత పెరిగుతుందని,మండలంలో 4వేల నుండి 5వేల వరకు తెలుగుదేశం పార్టీకి మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేసిన కిషోర్ నాయుడు అందరూ కలిసికట్టుగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి,దువ్వూరు మస్తాన్ రెడ్డి,పార్టీ మండల కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు,నరమాల మోహనయ్య,మోహన్ రెడ్డి,అంక బాబు,మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.





# బాలుడు అనుమానాస్పద మృతి

**చౌడేపల్లి, మేజర్న్యూస్:** పట్టణంలోని బజారు వీధిలో గల బత్తలాపురానికి చెందిన హేమకళ్యాణి స్థానిక సచివాలయంలో అగ్రికల్చల్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తిస్తు తన చిన్న కుమారుడితో బజారు వీధిలో టి.భానుప్రకాష్ ఇంటిలో అద్దెకు కాపురం ఉంటున్నారు. తన కుమారుడు సాయిరితేష్ (14) స్థానిక ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుచున్నాడు. గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిలో దూలాని తాడుతో ఉరివేసుకుని మృతిచెందాడు. హేమకళ్యాణి మధ్యాహ్నం బోజనానికి వచ్చి తలుపులు తీయగా తన కుమారుడు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. విషయాన్ని పోలీసులు తెలియజేశారు. మృతుడు వేలాడుచున్న విధానం, మెడకు ఉన్న తాడు, భుజాన గల బ్యాగు చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తుందని మృతుని కుటుంబ సభ్యులు అంటున్నారు. హేమకళ్యాణి భర్త సహాదేవుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి : వైస్ ఎంపీపీ ప్రభాకర







**సోమల, మేజర్ న్యూస్ :** అభివృద్ధి చేసి ...ఓట్లు అడిగేందుకు వస్తున్నామని సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలి పించాలని వైస్ ఎంపీపీ ప్రభాకర, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ రమణయ్య కోరారు.గురువారం మండలంలోని ముంద్రివారిపల్లె,చిన్న సోమల,మఠం గొల్లపల్లె,చెన్నయ్యగారిపల్లె గ్రామాలలో పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇచ్చిన హామీలను నెరవేర్చిన అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు.ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అందించిన లబ్దిని వివరించారు. సచివాలయ వలంటీర్ల వ్యవస్థల ద్వా రా పాలనను ప్రజల ముంగిటకే తీసుకొచ్చిన విషయాన్ని ప్రజలకు తెలియ జేశారు. సంక్షేమం అభివృద్ధి జగనన్న తోనే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆర్థికాభి వృద్ధికి చేయూత నిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఆశీర్వదిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపి ంచాలని ఓటర్లను అభ్యర్థించారు. నెల్లిమంద పంచా యతీలో ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగే శ్వరరావు, సర్పంచ్ చంద్రకళ రమణ, వైస్ ఎంపీపీ సయ్య ద్ బాష, వల్లిగట్ల పంచాయతీలో సీనియర్ నేతలు సుబ్ర హ్మణ్యం, బాలక్రిష్ణ,పుట్టా మల్లికార్జున రెడ్డి ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మొగిళప్ప గారి శ్రీనివాసులు, వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి, అడుసుపల్లె సురేంద్ర,ఐ లా సూరి, తాతమల్లయ్య, నియోజకవర్గ సోషల్ మిడీయా కో కన్వీనర్ షేక్ బాషా,మాజీ ఎంపీటీసీ వసంత మ్మ, నేతలు సాంబయ్య, అగ్రహారం వెంకటరమణ, వెంకట రమణ, ఆటో ప్రసాద్,రాంబాబు,గన్నా పురుషోత్తం ,,కుమార్రాజ, మల్లికార్జున, సుబ్బుయాదవ్,శ్రీకాంత్, వసీం,కాలనీ శ్రీరాములు,ఎగువపల్లె బాలాజీ,గుట్టా కేశవ, సోమలశేఖర్, చెన్నకేశవులు (కేసీ), శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధం సభకు వాకాడు నుండి రెండు వేలు మంది

**వాకాడు, మేజర్న్యూస్:** మండలం నుండి గురువారం నాయుడుపేటలో జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు, వాకాడు మండలం నుండి 20 బస్సుల ద్వారా రెండు వేలు మంది వైకాపా కార్యకర్తలు, నాయకులు,అభిమానులు, వెళ్లిన్నట్లు వైకాపా సీనియర్ రాజకీయ నాయకుడు, వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి తెలిపారు. వాకాడు మండలం నుండి దాదాపు 50 కార్లు ద్వారా కూడా ఆ సభకు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తరలి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.



# అరణి గెలుపుకు కృషి చేస్తాం : అంబూరుసింధూజ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...రానున్న ఎన్నికల్లో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న ఉమ్మడి కూటమి అభ్యర్థి ఆరణిశ్రీనివాసులు గెలుపుకు కృషి చేస్తానని ఆంబూరు సింధుజ తెలిపారు. ప్రచారంలో భాగంగా గురువారం ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేమోహన్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ ఫోర్ ఇంచార్జ్ డాక్టర్ అంబూరు సింధూజను ఆమె నివాసంలో సమావేశమయ్యారు. రానున్న ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేయాలని ఆరణి శ్రీనివాసులు కోరారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి విజయం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుకు టిఎన్టియుసి తరపున తనవంతు కృషిచేస్తానన్నారు. సందర్భంగా టిఎన్టియుసి సంబంధించిన నాయకులను ఎమ్మెల్యే అభ్యర్థికి పరిచయం చేశారు.వారందరూకూడా ఆరణి శ్రీనివాసులు గెలుపునకు కృషి చేస్తామని అందుకు కార్మికులందరూ కంకణబద్దులే ఉన్నామని తెలిపారు. అభ్యర్థి ఆరణిశ్రీనివాసులు తానుగెలిచిన తర్వాత కార్మిక సంఘాలన్నిటికీ తన వంతు సహకారం అందిస్తానని తిరుపతి అభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టి ఎన్ టి యు సి రాష్ట్ర, పార్లమెంట్, నగర కమిటీ సభ్యులు, టిడిపి నగరఉపాధ్యక్షులు బాబురావు, శాలివాహన పార్లమెంట్ అధ్యక్షులు ఆముదాల తులసీదాస్, వెల్డర్స్ అసోసియేషన్ సభ్యులు మహేష్, హరికృష్ణ, సుధీర్, జీవంత్, కృష్ణ,రూప, కళావతి పాల్గొన్నారు.

# వైకాపా కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు

**ఐరాల, మేజర్న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభను విజయవంతం చేసిన పూతలపట్టు నియోజకవర్గంలోని వైస్సార్సీపీ కుటుంబ సభ్యులకు, ప్రజలకు పేరు పేరునా ధన్యవాదాలు ఇలానే ఎల్లప్పుడూ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పైన, జగన్మోహన్ రెడ్డి మీద అలాగే నా పైన మీ ఆదరణ, ప్రేమాభిమానాలు, ఉండాలని, రాబోయే రోజుల్లో ఎన్నికలలో అత్యధిక అఖండ మెజారిటీతో నన్ను గెలిపించి అలాగే మన ప్రియతమ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అలాగే మిథున్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కానుకగా ఇవ్వాలని పూతలపట్టు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ యం. సునీల్ కుమార్ అభ్యర్థిగా సవినయంగా కోరుకుంటున్నాను అన్నారు.



# వైకాపా నుంచి టీడీపీలోకి వలసలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల రాకతో వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి ప్రజలు వలస బాటపట్టారు. ఇందులో భాగంగా గురువారం తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గం ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ, క్లస్టర్ ఇంచార్జీ శ్రీధర్ వర్మ, జే.బి.శ్రీనివాస్, యూనిట్ ఇంచార్జీ శ్రీహరి నాయుడు ఆద్వర్యంలో 14 డివిజన్ సంబంధించిన వైసీపీ ముఖ్య నాయకులు 100 మందికి పైగా తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వీరికి సుగుణమ్మ పార్టీ కండువాను వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపిలోకి స్వచ్ఛందంగా ప్రజలు వస్తున్నరన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేన రాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. రానున్న కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ అండగా నిలుస్తానని తెలిపారు. టిడిపిలో చేరిన యశోద, జస్వంత్ మాట్లాడుతూ తిరుపతిలో



సుగుణమ్మ నాయకత్వాన్ని బలపరుస్తామన్నారు. తెలుగులో పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, మళ్లీ తిరిగి సొంత గుడికి చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ను అఖండ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా 14వ డివిజన్లో ఫోటో మీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తూ అత్యధిక మెజార్టీ సాధిస్తామని, చంద్రబాబు ప్రవేశపెట్టిన శుభాకాంక్షలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నేతలు దంపురి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, బిజీ కృష్ణ యాదవ్, అనిత, మహబూబ్ బాషా, మేడిగుర్తి విశ్వనాథం, తోపాటు తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు ఉన్నారు.